
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




హైదరాబాద్ పర్యటన ముగించుకొని ఢిల్లి బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్
-హైదరాబాద్,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :


సంపుటి : 23 | సంచిక : 189 | ది.29-9-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రజల సమస్యలు ఓపికగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

● పెద్ద ఎత్తున తరలి వచ్చిన ప్రజలు

● టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు అర్జీల స్వీకరణ



**అమరావతి,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయడు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజలు, దివ్యాంగులు, విద్యార్థులతో పాటు సాయం కోసం వచ్చిన వారి సాధకబాధకాలను సీఎం ఓపిగ్గా విన్నారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు, ఫిర్యాదులను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందిం చారు. వినతుల స్వీకరణకు ముందు గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గుం టూరు పట్టణం, గోరంట్లకు చెందిన తన్నీరు సామ్రాజ్యం అనే దివ్యాంగు రాలు తన సమస్యను చెప్తూ....తనకు ఎప్పటి నుండో దివ్యాంగురాలి కోటాలో పెన్షన్ వస్తోందని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ 300 యూనిట్లుకు పైగా వినియోగించామన్న కారణంతో పెన్షన్ తొలగించారని మొరపెట్టుకున్నారు. జీవనం సాగించడం కష్టంగా ఉందని, తిరిగి తన పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. పల్నాడు జిల్లా, పమిడిమర్రు గ్రామానికి చెందిన గుర్రపుశాల శ్రీనివాసరావు అనే వైసీపీ బాధితుడు మాట్లాడుతూ....తన తండ్రి వారసత్వంగా అన్నదమ్ములిద్దరికీ రెండెకరాల చొప్పున భూమి ఉందని, గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు ఆ భూమిని ఆక్రమించి, దొంగ పట్టాలు సృష్టించారని ఫిర్యాదు చేశారు. పొలం విషయమై సదరు నేతలను అడగ్గా తమపై దాడికి యత్నిస్తున్నారని వాపోయారు. కృష్ణధర్మ రక్షణ సమితికి చెందిన హిందూ పెద్దలు సీఎంను కలిశారు. గుంటూరు, విజయవాడ జాతీయ రహదారి మధ్య సంరక్షణ లేని గోవుల అక్రమ రవాణా జరుగుతోందని దీన్ని అరికట్టేందుకు మంగళగిరి సమీపంలో గోశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి తుళ్లూరుకు చెందిన ఆలూరి వెంకటరావు, ఆలూరి ఆదినారయణ రూ.50 వేల చొప్పున విరాళం అందించారు. ఎమ్.శ్యామలారావు రూ.25 వేలు, కె.రాజేశ్వరి అనే మహిళ రూ.25 వేలు, విజయనగరానికి చెందిన కె.హారిక రూ.15 వేలు విరాళం అందించారు. వీరిని సీఎం చంద్రబాబు అభినందించారు.

## ప్రధాని మోడీ బాటలో మంత్రి సత్యకుమార్ యాదవ్

● పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి వారి సేవలను స్మరించుకున్నారు. ● స్వచ్ఛభారత్ కి వారే వెన్నుముక

**ధర్మవరం,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్ఫూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జె.ఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు దుస్తులు మంత్రి కి అందజేయగా వాటిని ఎన్.డి.ఏ.కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్ర కుమార్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. "మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవి. మీ సమ-ర్థవంతమైన పనితీరు వల్లనే మన పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కార్మికుల సంక్షేమం మరియు అభివృద్ధిపై మునుపటి కంటే మరింత దృష్టి పెట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం మంత్రి గత 30 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో పని చేస్తూ అమూల్యమైన సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులు ఎస్. సాలమ్మ, ఎం పెద్ద నాగప్పల కాళ్లు కడిగారు. ఈ కార్యక్రమంలో



శానిటరీ ఇన్స్పెక్టర్లు కేశవా, పార్థ, సంసన్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, డి చర్లపల్లి నారాయణస్వామి, జింక చంద్ర, గోట్లూరు చంద్ర సాకే ఓబులేష్, కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు

● రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత



**విజయవాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** చేనేతలకు ఆర్థిక భరోసా కల్పించేలా రాష్ట్ర వ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడ నగరంలోని పీవీపీ స్క్వేర్ మాల్ లో ఏర్పాటుచేసిన హాండ్లూమ్ బజార్ ను శనివారం ఆమె జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, చేనేత కార్మికులకు, పరిశ్రమ అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తు న్నారన్నారు. ప్రస్తుత మార్పులకనుగుణంగా, ట్రెండ్ కు తగ్గట్లుగా చేనేత దుస్తుల తయారీలో డిజైన్లను క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నూతన డిజైన్లు రూపొందిస్తున్నామన్నారు. ఈ డిజైన్లను చేనేత వస్త్రాల తయారీలో వినియోగించేలా నేతన్నలకు శిక్షణిస్తున్నామన్నారు. చేనేత వస్త్రాల తయారీలో నేచురల్ కలర్స్ వినియోగంపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కేవలం డిజైన్లు రూపొందిం చడమే కాకుండా నేతన్నలు తయారు చేసే వస్త్రాలకు మార్కెటింగ్ సదు పాయం కూడా చంద్రబాబు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. అంతిమంగా చేనేతలకు మేలు చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ప్రధాన లక్ష్యమన్నారు.



**చీరను కొనుగోలు చేసిన మంత్రి..** అంతకుముందు మంత్రి సవిత...హ్యాండ్లూమ్ బజార్లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి...ఎక్కడి నుంచి వచ్చారు...అమ్మకాలు సాగుతు న్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. ఏపీతో పాటు బెంగుళూరు, చెన్నై, బికనీర్ సహా ఇతర రాష్ట్రాలకు చెందిన చేనేత కార్మికులు స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ స్టాల్ వద్ద ఆభరణాలను పరిశీలించారు. ఏ మెటీరియల్ తో తయారు చేశారో అక్కడి ఉన్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాల అమ్మ కాలను ప్రోత్సహించడంలో భాగంగా ఓ స్టాల్ వద్ద చేనేత చీరను మంత్రి సవిత కొనుగోలు చేశారు. చేనేత, జౌళి శాఖకమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ ప్రతినిధులు రంజన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డిఏ పాలనలో సొంతింటి కల సాకారం: ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరికీ సొంతింటి కల సాకారం కాబోతుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు.ఎంపీడీవో అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మన ఇల్లు మన గౌరవం లబ్దిదారుల అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డిఏ పాలనలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ పాలనలో అర్హతలైన ప్రతి ఒక్కరి సొంత ఇల్లు కల సాకారం కానుందని అన్నారు.లబ్దిదారులు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటిని నిర్మించుకొని సొంతంటి కలను నిజం చేసుకోవాలని కోరారు. కూటమి నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో చొరవ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించి నూతన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. 2025 సంవత్సరం నాటికి 1 లక్ష 50 వేల ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసిందని ఎమ్మెల్యే పంతం నానాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జనసేన, టీడీపీ బీజేపీ పార్టీల నాయకులు వాసిరెడ్డి ఏసు దాసు,మాదారపు తాతాజీ,కరెడ్ల గోవిందు,పాండ్రంకి రాజు ,జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన గొప్ప కవి గుర్రం జాషువా

● పద్మభూషణ్ గుర్రం జాషువా 129వ జయంతి వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి ● తన సాహితీ సౌరభంతో సామాజిక రుగ్మతలను ఎదిరించిన విశ్వ మానవుడు గుర్రం జాషువా ● కవి కోకిల గుర్రం జాషువా చూపించిన మార్గం అనుసరణీయం ● సమకాలీన సమాజం పోకడలకు అద్దం పట్టిన కావ్యం జాషువా రచించిన గబ్బిలం ● రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచన ● కవులు కళాకారుల భుజం తట్టి ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడూ వెన్నంటి ఉంటుందని భరోసా ● నలుగురికి గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్





**విజయవాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా అని, సామాజిక ప్రయోజనం ఆశించి ఆయన రచనలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. కవి కోకిల, కవి విశారద, కళాప్రపూర్ణ గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ శనివారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. జాషువా చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాషా సాంస్కృతిక శాఖ ఎంపిక చేసిన కర్రి సంజీవరావు(శిఖామణి), దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి, టి. వరప్రసాద్, పి. రమణయ్యలకు గుర్రం జాషువా కవి కోకిల పురస్కారం -2024 ప్రధానం చేసిన మంత్రి దుర్గేష్ వారిని ఘనంగా సత్కారించి అభినందనలు తెలిపారు. ఒక్కో పురస్కార గ్రహీతకు జ్ఞాపికతో పాటు 50 వేల రూపాయల విలువైన చెక్కును ప్రభుత్వం తరపున మంత్రి అందించారు.. కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన పెయింటింగును మంత్రి ఆసక్తిగా తిలకించారు. కవులు కళాకారులను భుజంతటి ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞ రసజ్ఞులైన ప్రేక్షకులను ఉద్దేశించి మంత్రి కందల దుర్గేష్ మాట్లాడుతూ తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు గుర్రం జాషువా అని కీర్తించారు..నిరంతరం రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో సతమతమయ్యే తమకు ఆహ్లాదకరమైన జాషువా గారి కవిత సౌరభాన్ని విని తరించే భాగ్యం కలగడం అదృష్టమని మంత్రి అన్నారు .. పద్మభూషణ్ గుర్రం జాషువా అద్భుతమైన సామాజిక కవి అన్నారు. నేడు ఆయన జయంతి సందర్భంగా ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని,ఆయన అందించిన స్ఫూర్తికి పునర్ అంకితం కావాలని మంత్రి సూచించారు.. నాటి సామాజిక పరిస్థితులకు వ్యతిరేకంగా కొందరు ఉద్యమకారులు ఉద్యమాల ద్వారా ఎలుగెత్తిచాటితే, గుర్రం జాషువా తనదైన రీతిలో సాహితీ సౌరభంతో సామాజిక రుగ్మతలను ఎదిరించారని మంత్రి వివరించారు.. సామాజిక చైతన్యానికి పెద్దపీట వేసి సాహిత్య ప్రక్రియను సుసంపన్నం చేసిన మహానుభావులు గుర్రం జాషువా అని పేర్కొన్నారు.. గుర్రం జాషువా జీవించిన కాలాన్ని పరిశీలిస్తే సామాజిక వ్యవస్థను బాగు చేయడానికి తపించారని, తప్పును నిర్భయంగా చెప్పారన్నారు.. సాంఘీక దురాచారాలను అరికట్టాలన్న పరంపరను కొనసాగిస్తూనే, తన వారిలో ఉన్న ఇబ్బందులను సరిదిద్దాలని ముందుకు వెళ్లిన నిజమైన కవి గుర్రం జాషువా అన్నారు. నాడు ఆలయాల్లోకి దళితులకు ప్రవేశం లేదని గుర్తించి వారణాసి విశ్వనాథుడికి 'గబ్బిలం' ద్వారా తన ఆవేదనను సందేశం రూపంలో నివేదించిన కవి గుర్రం జాషువా అని మంత్రి తెలిపారు. సమకాలీన సమాజం పోకడలకు అద్దం పట్టిన కావ్యం గుర్రం జాషువా రచించిన గబ్బిలం అన్నారు.. కాటికి వెళ్లాక పెద్ద చిన్న అనే కులాల తేడా లేదని, పేద ధనిక అనే తారతమ్యం లేదని అందరూ సమానం అనే భావనను కలిగించిన వ్యక్తి జాషువా అన్నారు.. గుర్రం జాషువా కవితలు మన జీవితాలను స్పృశిస్తాయి అని, మనిషి జీవితంలోని ఎత్తుపల్లాలను అంటరానితనమనే మనో వైఖల్యాలను వివరిస్తుంది అన్నారు.. తన ఆత్మ సంతృప్తి కోసమో, రచనలపై మక్కువతోనో జాషువా కావ్యాలు రాయలేదని, సమాజ శ్రేయస్సు, సమాజ హితాన్ని కోరి రచనలు చేసారని వివరించారు. 1964లో శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన జాషువా తన లాంటి ఎందరికో మార్గదర్శకులన్నారు.. తన రాజకీయ జీవితం లో తొలి పదవి శాసనమండలి సభ్యుడుగానే ప్రారంభమైందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేశారు.. నేడు గుర్రం జాషువా 129వ జయంతిని భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వ కార్యక్రమాలను పునర్జీవింప చేయడానికి దోహదపడుతుందన్నారు.. ఆంధ్రప్రదేశ్ కళలు సాంస్కృతిక వైభవం పునర్జీవింప చేయడానికి తాము పునర్ అంకితం అవుతామన్నారు.. సాంస్కృతిక సాహిత్య వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని,ఆంధ్రప్రదేశ్ ను సాహితీ పరంగా, కళాపరంగా సుసంపన్నం చేయాలని భావిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేసే స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు.

## శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం తిరుపతి చేరుకున్న సిట్ బృందం

● గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ ఏర్పాటు నేడు తిరుపతి చేరుకున్న సిట్

● తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో టీటీడీ అధికారులతో సమావేశం




**తిరుపతి,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణల నేపథ్యంలో, నిగ్గు తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం సిట్ ను నియమించిన సంగతి తెలిసిందే. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలోని సిట్ బృందం నేడు తిరుపతి చేరుకుంది. తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్, టీటీడీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశం దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది. కాగా, లడ్డూ కల్తీపై దర్యాప్తు చేసేందుకు సిట్ బృందం మూడ్రోజుల పాటు తిరుపతిలోనే ఉండనుంది. కల్తీ నెయ్యి వాడకం వెనుక ఎవరున్నారన్న కోణంలో సిట్ దర్యాప్తు సాగనుంది. తిరుపతి వచ్చిన సిట్ బృందంలో ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠితో పాటు తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు ఉన్నారు.

## వాటర్ ట్యాంక్ ను ప్రారంభించిన - ఎమ్మెల్యే బోడే



**కంకిపాడు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులోని పద్మావతి నగర్ లో సుమారు రెండు కోట్ల నిధులతో నిర్మించిన రెండు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకును పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాగిస్తుందని, ప్రాధాన్యత క్రమంలో నియోజకవర్గంలో గ్రామాల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, సర్పంచ్ బాకీ రమణ, ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి, నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ముప్ప రాజా, ఎంపీడీవో అనూష, తహసిల్దార్ భవనారాయణ, టిడిపి నాయకులు సూదిమల్ల రవీంద్ర, తుమ్మలపల్లి హరికృష్ణ, రాజా, పులి శ్రీను, గోగినేని రమణ, జయప్రకాష్, విక్రమ్, బొర్ర వెంకట్, కుటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## దస్తావేజు పోయినది

నేను, కమలా జేసుదాస్ మందపల్లి, భర్త జేసుదాస్ మోసెస్( లేటు), వయస్సు : 64 సంవత్సరాలు, డోర్ నెంబర్ 9-210,. ఉషా బాలనగర్, నూజివీడు పట్టణము, ఏలూరు జిల్లా నివాసి తెలియజేయునది ఏమనగా.. నా కుమార్తె అయిన ఎవిలిన్ డోరతి పెదపూడి పేరున మండపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన మండపేట గ్రామంలోని 50 చదరపు గజముల ఇంటి స్థలము దస్తావేజు నంబర్ 196/2023 ను జిరాక్స్ నిమిత్తము నూజివీడులోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్ కు 23-08-2024న తీసుకు వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. వెంటనే పరిసర ప్రాంతాల్లో వెతికినా దొరకలేదు. సదరు దస్తావేజును నేను ఎక్కడ తనఖా పెట్టి ఉండలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల దిగువ చిరునామాలో అందజేసి సహకరించవలసిందిగా కోరుతున్నాము. అట్లు కాకుండా దస్తావేజును ఎవరైనా అన్యాక్రాంతములు చేసిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడనని తెలియజేయుచున్నాను.

**ఇట్లు :**

**కమలా జేసుదాస్ మందపల్లి, భర్త : జేసుదాస్ మోసెస్( లేటు), డోర్ నెంబర్ 9-210, ఉషా బాల నగర్. నూజివీడు, ఏలూరు జిల్లా.**

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**కాకినాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : రాష్ట్ర స్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా జిల్లా విద్యాశాఖ ధికారి పిల్లి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, పాఠశాల విద్యాశాఖ,జెఎన్టియుకె కాకినాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ బోధనలో నూతన పోకడలు,ఆవిష్కరణలు అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది తెలిపారు. ఈనెల 30వ తేదీన అల్యూమిని సమావేశ మందిరం,జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిక ను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. వివిధ జిల్లాల నుంచి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సమన్వయకర్తలు కాకినాడ జిల్లా నుంచి భౌతిక శాస్త్ర,జీవశాస్త్ర ఉపాధ్యాయులు 330 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. సైన్స్ లో నూతన పోకడలో అనే అంశం గురించి ఉపా ధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. సైన్స్ విద్యలో కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, పరిశోధన పద్ధతి, సైన్స్‌లో తాజా పోకడలు, సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, అకడమిక్ మానిటరింగ్ అధికారి వెంకట రామిరెడ్డి,జిల్లా ఉమ్మడి పరిక్షల విభాగం కార్యదర్శి వి.వెంకట్రావు,జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గజ కర్ణ గోకర్ణ టక్కుటమార విద్యల మాయలో రాష్ట్రం

● తిరువూరు వైసీపీ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్



**విస్సన్నపేట,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : తెలుగుదేశం ఎన్డీఏ పార్టీ ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామని ఓటర్ దేవుళ్ళు ఆశీస్సులు పొంది అధికారం లోకి వచ్చాయని డక్ ఔట్ అయ్యి డైవర్షన్ పాలిటిక్స్ లో కల్తీ నెయ్యి లడ్డు రాజకీయాన్ని తెరపైకి తీసుకు వచ్చారని తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్ మీడియా సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ నెయ్యితో కలియుగ వైకుంఠధామం అయిన తిరుమల తిరుపతి దేవస్థానంలో మహా ప్రసాదమైన లడ్డులు తయారయ్యాయని చెప్పటం వందరోజుల ఎన్డీఏ పాలనలో అభివృద్ధిని ప్రతిపక్షాలు ప్రశ్నించకుండా ప్రజలను ఆలోచించనీయకుండా గజకర్ణ గోకర్ణ టక్కుటమారవిద్యలలో ప్రదర్శించుటలో భాగమేనని ఆయన చెప్పారు . విద్యా, వైద్యం, సాగునీరు, పారిశుద్ధ్యం అన్ని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నాయని, ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందడం లేదని ఆయన తెలిపారు. ప్రజలకు మేలు చేస్తానన్న ఎన్నో హామీలు ఇచ్చిన నాయకుడు ఈరోజు ఖజానా ఖాళీ అనటం ఏం చేద్దాం మీరే అర్థం చేసుకోవాలని చెప్పటం అదొక టెక్నిక్ అన్నారు. తాను అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ఉండగా ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య మాట్లాడుతూ నిజం ఎప్పుడూ చెప్పడు చంద్రబాబు అని చెప్పడం జరిగిందన్నారు. . వైయస్ జగన్మోహన రెడ్డి తాను ఇంతవరకే ఇవ్వగలను బడ్జెట్ ఇంతవరకే ఉంటుంది అని ఇంతకు మించి ఇవ్వటం ఎవరి వల్ల ఇవ్వటం కాదని చెప్పడం జరిగిందన్నారు. ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వ మేనిఫెస్టోను నమ్మి ఓట్లు వేస్తే వాళ్ళకి అన్యాయం చేయటం విచారకరమన్నారు. ప్రపంచం యావత్తు ఎంతో పవిత్రంగా అందుకునే మహా ప్రసాదం అయిన లడ్డు కల్తీ జరిగింది అది కూడా జగన్మోహన రెడ్డి పరిపాలనలో అని చెప్పిన చంద్రబాబు నాయుడు సిబిఐ కి అప్పజెప్పి నిజా నిజాలు బయటికి రాబట్టేందుకు సహకరించాలని, పాపం చేసినవాడు శిక్ష అనుభవించాలని దేవదేవుడైన వెంకటేశ్వర స్వామి చూస్తూ ఊరుకోడని పాపాత్ములను తప్పక శిక్షించడం జరుగుతుందని సీనియర్ వైసిపి నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు . తొలుత నల్లగట్ల స్వామి దాసు సుధారాణి దంపతులు కలగర రామచంద్రపురంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ పార్టీ నాయకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు తీసుకున్న అనంతరం ఆలయ పూజారి పట్టు శాలువాతో సత్కరించారు. జడ్పిటిసి సభ్యులు మండల వైసిపి అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, దేశి రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, చంద్రుపట్ల ఎల్టి గ్రామ సర్పంచ్ బోడె సూర్య నాయక్ దంపతులు, చంద్రుపట్ల గ్రామ సర్పంచ్ బాలకొండయ్య , పుట్రేల గ్రామ సర్పంచ్ స్వాతి , విస్సన్నపేట ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి ,డి దామోదర్ రెడ్డి ఎంపీటీసీలు చాట్ల మణి గద్దల మల్లయ్య కనక పూడి పుల్లమ్మ విస్సన్నపేట పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు రెడ్డి శేషగిరి గ్యాస్ డీలర్ నెక్కలపు సుబ్బారావు నటరాజ్ రామవరపు శ్రీను ఎల్ పవన్ సతీష్ దుర్గ బాజీ పలు గ్రామాల వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ప్రాయచిత్త శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమం



**కృత్తివెన్ను,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : హిందువులందరూ ఎంతో పవిత్రంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో వాడే నెయ్యిలో గత ప్రభుత్వ హయాంలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి బదులు జంతు అవశేషాలు కలిగి ఉన్నాయి అనే విషయం యావత్ ప్రపంచంలో ఉందే హిందువుల మనసును కలచివేసింది. ఈ విషయంపై జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దీక్షకు మద్దతుగా ఈరోజు కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం గ్రామంలోని సాధనాల వారి తోటలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం మరియు పరిసరాలను శు భ్రపరిచి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త పంచకర్ల సురేష్, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి ఒడుగు ప్రభాస్ రాజు, కృష్ణా జిల్లా సంయుక్త కార్యదర్శి నాగబాబు, స్థానిక ఎంపీటీసీ సాధనాల బాబ్జి, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు పి సత్యనారాయణ,టిడిపి గ్రామ అధ్యక్షుడు పరమేశ్వర రావు, కృత్తివెన్ను మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కొప్పినేటి,వీర మణికంఠ కాజా, కార్యదర్శి ఈదా ప్రదీప్, సంయుక్త కార్యదర్శి తెలగంశెట్టి ఏడుకొండలు,పితాని సురేష్, పిన్నింటి రాంబాబు, తిరుమణి రామాంజనేయులు,ఇంటి కిరణ్, చిన్నారి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అభ్యుదయ వాది గుర్రం జాషువా జయంతోత్సవం



**మార్కాపురం,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : అభ్యుదయ కవి పద్మభూషణ్ స్వర్గీయ గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమాన్ని బీసీ భవన్ లో నిర్వహించారు. సమాజానికి ఉపయోగపడే అనేక రచనలు చేసినటువంటి గొప్ప కవి, దార్శనికుడు, బహుజన మేధావి అయినటువంటి గుర్రం జాషువా యాదవ్ అనేక మందికి స్ఫూర్తిదాయకమైనటువంటి వ్యక్తి అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్ తెలిపారు. వినుకొండ ప్రాంతంలో పుట్టి పేరెన్నిక కన్నా గుర్రం జాషువా కవిలోకంలో ఒక కలికితురాయని పలువురు బీసీలు కొనియాడారు. వారి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు ఇల్లూరి రంగస్వామి గౌడ్ బీసీ సంఘం అధ్యక్షులు గోసు సుబ్బారావు యాదవ్, శ్రీశైలం దేవస్థానం యాదవ సత్ర కమిటీ మాజీ ఉపాధ్యక్షులు సాదం వీరయ్య యాదవ్, కలవకూరి అబ్రహం రాజ్ కుమార్, సి.హెచ్. పురుషోత్తం, నాగం రామకృష్ణ వెంకటేష్, రాంబాబు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థనా మందిరాలకు రక్షణ కల్పించే చట్టం అభినందనీయం

● నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం



**కాకినాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : ప్రార్థనా మందిరాలకు రక్షణ కల్పించే చట్టం తీసుకుని వస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అభినందనీయం అని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం అన్నారు. కాకినాడ విక్టరీ రివైవల్ సెంటర్ దుమ్ములపేట నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం బిషప్ రత్నం బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం మాట్లాడుతూ క్రైస్తవ ప్రార్థన మందిరాలపై జరుగుతున్న దాడులకు ఆందోళన చెందుతున్న సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పత్రికా సమావేశంలో అన్ని మతాల ప్రార్థనా మందిరాలకు రక్షణ చట్టం కల్పిస్తానని హామీ ఇవ్వడంతో క్రైస్తవ సమాజమంతా హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. అంతేకాకుండా ఈ చట్టం త్వరగా తీసుకురావాలని కోరారు. త్వరలో ముఖ్యమంత్రికి కలిసి ధన్యవాదాలు తెలుపుతామని చెప్పారు. గత ప్రభుత్వం మాదిరి పాస్టర్లు,పూజారులకు, ఇమాం లకు ఇచ్చే మాదిరిగానే సీఎం చంద్రబాబు ప్రభుత్వం కూడా పారితోషకం ఇవ్వాలని అన్నారు. అనంతరం నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ మోజేష్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజానికి ముఖ్యమైనవి అవసరాలు రెండు అని వాటిలో మొదటిది ప్రార్థన మందిరం రెండవది బరియల్ గ్రౌండు ప్రాముఖ్యమైనవి అని అన్నారు. అందులో ప్రార్థన మందిరాలకు రక్షణ చట్టం కల్పించడం పట్ల తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా బరియల్ గ్రౌండ్ కు స్థలాలు కూడా కేటాయించాలని కోరారు. నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా చిల్డ్రన్స్ వింగ్ ప్రెసిడెంట్ కాసరపు సింహాద్రి మాట్లాడుతూ పాస్టర్ల గౌరవ వేతనం అమలులోకి తీసుకురావాలని కోరడం జరిగింది. గత 2014 నుండి 19 వరకు ప్రస్తుత ముఖ్య మంత్రి క్రైస్తవ ప్రార్థనా మందిరాలకు మైనార్టీ సంక్షేమ నిధుల నుండి అత్యధికగా సంక్షేమాన్ని అందించారని తెలిపారు 19 నుండి 24 వరకు ఈ ఐదు సంవత్సరాలలో ఏ ప్రార్థన మందిరానికి ఎటువంటి సంక్షేమం అందలేదని కూడా తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో క్రైస్తవ ప్రార్థనా మందిరాలకు నిర్మాణం నిమిత్తం క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నిధులు తత్వరికంగా లబ్ధిదారులకు చేరేలా చూడాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు క్రైస్తవ సమాజానికి అండగా ఉన్నారని తెలిపారు. పాల్గొన్న పాస్టర్లు అందరూ ముక్తకంఠంతో థ్యాంక్యూ సీఎం సార్ అనే నినాదాలు చేశారు. ఈ సమావేశంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ సిటీ సెక్రెటరీ వనమాడి సుందర్ , జాయింట్ సెక్రెటరీ విజయ కుమార్ ప్రేయర్ వింగ్ ప్రెసిడెంట్ సాల్మన్ రాజు ప్రొఫెషనల్ వింగ్ ప్రెసిడెంట్ ముని సుందర్ వైస్ ప్రెసిడెంట్ శామ్యూల్ ఎస్సీ సెల్ వింగ్ టి ఎస్ .రాజు డిస్టిక్ చిల్డ్రన్స్ వింగ్ సెక్రెటరీ స్టాన్లీ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్,35 మంది పాస్టర్స్ పాల్గొని సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి..

● 30 న కలెక్టరేట్ వద్ద ధర్నా జయప్రదం చేయాలని సిఐటియు పిలుపు




**కాకినాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : ప్రభుత్వ శాఖల్లో ఏళ్ళతరబడి సేవలు అందిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు అందరినీ సర్వీసు ప్రాతిపదికన పర్మినెంట్ చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు లు శనివారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకప్రక్క పర్మినెంట్ ఉద్యోగులు రిటైర్డ్ అవడం, మరొక ప్రక్క పెరుగుతున్న పనిభారం నేపథ్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు జరిగాయన్నారు. విద్యా, వైద్యం, మున్సిపల్, పంచాయతీ సంస్థలలో ఎక్కువగా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. జీతాలు సక్రమంగా, సకాలంలో వచ్చినా, రాకపోయినా, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెరగక పోయినా ఈ ఉద్యోగులు బాధ్యతగా సేవలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఏదో ఒక రోజు తమ సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఉద్యోగ భద్రత, రిటైర్డ్ అయిన తరువాత జీవనానికి భరోసా ఉండాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జరగరానిది ఏదైనా జరిగినా కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కొరకు ఉత్తర్వులు కూడా లేవన్నారు. కుటుంబ సభ్యులకు పరిహారం కూడా సక్రమంగా అందడం లేదన్నారు. ప్రైవేటు కంపెనీలలో కూడా కొంతకాలం పనిచేసిన కార్మికులను కంపెనీ పర్మినెంట్ కార్మికులు గా గుర్తించడం జరుగుతుందన్నారు. ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసారని తెలిపారు. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈనేపథ్యంలో సెప్టెంబర్ 30 వ తేదీ సోమవారం ఉదయం 10 గం కు కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో వివిధ ప్రభుత్వ శాఖల కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రమణ, వీరబాబు ఒక ప్రకటన లో కోరారు.

# కాకినాడ నగరంలో "సైక్లాథాన్" జెండా ఊపి ప్రారంభించిన నగరపాలక సంస్థ కమిషనర్ భావన



**కాకినాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం కాకినాడ నగరంలో సైక్లాథాన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక రాజా ట్యాంకు నుంచి జేఎన్టీయూ కళాశాల వరకు జరిగే ఈ సైక్లాథాన్‌ను కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ సైకిల్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 200 మంది వరకు ఈ ర్యాలీలో పాల్గొన్నారన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నిర్వహించే ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో సుమారు ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలను నిర్వహించామని, రాబోయే రోజుల్లో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. కాకినాడ నగరంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాకును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ పృథ్వీ చరణ్, శానిటరీ సూపర్వైజర్లు,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మడకలో మన ఇల్లు మన గౌరవం



**పెడన,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : పెడన మండలం మడక గ్రామం నందు మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా పలు స్థానిక సమస్యలను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు అర్జా వెంకటనగేష్ సలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ ఎంపీ డి ఓ రెడ్డియ్య సచివాలయ సిబ్బంది కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



గుంటూరు జిల్లా పరిషత్ సి.ఈ.ఓ.బాధ్యతలు స్వీకరించిన వీర్ల జ్యోతి బసు విద్య సంబంధ విషయాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో సమావేశం అయ్యిన సందర్భంలో చిత్రం
–గుంటూరు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :

# చేయూత సంస్థ కు 500కి.లో బియ్యం

● రూ.10వేలు విరాళం అందించిన విజయ గాయత్రి స్కూలు చిన్నారులు



**కాకినాడ రూరల్,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : విజయ గాయత్రి స్కూలు, తూరంగి విద్యార్థులు గుప్పెడు బియ్యం, రూ.5అనే ఆలోచనతో వరద బాధితులకు అండగా నిలవాలని సేకరణ చేసి రూ.15 110లు,500 కేజీల బియ్యం చేయూత సంస్థకు అందించారు.. చేయూత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.ఎం.రవి కుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో ఇలాంటి స్ఫూర్తివంతమైన ఆలోచన రావడం హర్షించదగ్గ విషయమని ఈ కార్యక్రమంలో భాగస్వామైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు,విజయ గాయత్రి యాజమాన్యానికి అభినందనలు తెలియచేసి చిన్నారులు అందించిన బియ్యం, ఆర్థిక సహకారంతో ఆపన్నులకు అందచేయడం జరుగుతుందని తెలిపారు.

# నేలకొండపల్లి ఆలయంలో జనసేన పూజలు



**పెడన,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : సనాతన ధర్మం కాపాడదాం అని జనసేన పార్టీ శనివారం నేలకొండపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపింది. జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు నియోజకవర్గం పెడన మండలం నేలకొండపల్లి గ్రామం శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో గత ప్రభుత్వం లడ్డూలో జంతు అవశేషాలు కలపడం వలన ప్రాయశ్చిత తో పాటు దేవాలయాలలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. పెడన మండల జనసేన అధ్యక్షులు ఊచ వెంకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పెడన నియోజవర్గ జనసేన నాయకులు సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ జనసైనికులు మండల అధ్యక్షులు ముద్దినేని రామకృష్ణ ఆకుమర్రు కిరణ్ నేలకొండపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్ఏడిబి సర్టిఫికెట్ ఇచ్చిన తేదీ ఎప్పుడు?

● బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు



**విస్సన్నపేట,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : తిరుమల తిరుపతి దేవస్థానం మహా ప్రసాదం అయిన లడ్డు ప్రపంచంలో హిందువులందరూ అమృతంలా భావిస్తారని బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సూరిబాబు మీడియా సమావేశంలో తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చే నెయ్యి వాహనాలకు లోనికి అనుమతులు ఇవ్వాలంటే ముందస్తుగా ఎన్ఏడిఎల్ టెస్టింగ్ అయిన తర్వాత ఎన్ఏడిబి సర్టిఫికెట్ వస్తేనే పోటుకు నెయ్యి వెళు తోంది అనేది విశ్వసనీయ వర్గాల సమాచారం అంతేగాక దశాబ్దాలుగా జరుగుతున్న తీరు ఇది .నెయ్యి ఏ తేదీన వచ్చింది లడ్డులో కల్తీ ఎప్పుడు జరిగింది ఎన్ని లక్షల లడ్లు అమ్మారు వాస్తవాలు తెలియాలంటే సి బి సి ఐ డి ఎంక్వైరీ జరగాల్సిందే అని ఆయన చెప్పారు. లడ్డు తిన్న తాము పవిత్రులమో అపవిత్రులమో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నామనేవారు మానసికంగా మదనపడుతూ సంక్షోభం చెందే వారు అత్యధికులు ఉన్నారని తిరుపతి లడ్డు తయారీ పై శ్వేత పత్రం విడుదల చేయాలని అసలు కల్తీ నెయ్యి లడ్లు తయారీ కొరకు లోపలికి వాహనాలు ఎవరు పంపారు ఎప్పుడు పంపారు ఎన్ని పంపారు అనేది పరిశీలించి ముందస్తుగా వారిని సస్పెండ్ చేయాలని పాపం చేసిన కుటుంబాలను మీడియా ముఖంగా బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. దేవునితో ఆటలాటం ఎవరికీ మంచిది కాదన్నారు.

# విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా కె. చైతన్య బాధ్యతల స్వీకారం



**విజయవాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమితులైన కె. చైతన్య శనివారం నగరంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. చింతూరు రెవెన్యూ డివిజనల్ అధికారి, ఇన్‌చార్జ్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగాను పని చేసిన కావూరి చైతన్యను సాధారణ బదిలీలలో భాగంగా విజయవాడ రెవెన్యూ డివిజనల్‌గా అధికారిగా నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోను సబ్ కలెక్టరేట్ ఏవో హేమ కుమారి, విజయవాడ సెంట్రల్ తహసిల్దార్ సూర్యారావు, సబ్ కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.

# "బిగ్ ఫాంటసీస్"ని ప్రారంభించిన ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ



**రాజమండ్రి,సెప్టెంబరు 28 (వార్తాప్రభ)** : బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీ ఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ నిర్వహించింది. కార్యక్రమంలో మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం - నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత) అనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేది ప్రాథమిక అంశంగా ఎలా నిలుస్తుంది , అది సృజనాత్మకత & సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్లను అధిగమించడంలో వారికి ఏ విధంగా సహాయపడుతుందనే అంశాలను ప్యానెల్ చర్చించింది.

## అడ్డగూడూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న... తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు: సెప్టెంబర్ 28 (వార్త ప్రభ)**అడ్డగూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో శనివారం రోజున చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశంనిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరయ్యారు . ఈ సమావేశంలో కోపరేటివ్ బ్యాంక్ సీఈవో వెంకటేశ్వర్లు 1-10-2023 నుండి 31- 3-2024 ఆర్థిక వార్షిక జమా ఖర్చుల గురించి చదివి వినిపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. రైతుల పంటల కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి మరియు రైతులకు ప్రాథమిక సహకార సంఘాలు వారధిలగా పనిచేయాలన్నారు . రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. సర్వసభ్య సమావేశం జరుగుతుండగానే అధికారులకు ఫోన్ చేసి అడ్డగూడూరు ప్రాథమిక సహకార బ్యాంకు అభివృద్ధికై ఒక కోటి 50 లక్షల రూపాయలను అమలు చేయించారు. అడ్డగూడూరు మండలం ధర్మారం బిక్కేరు వాగులో ఐదు చెక్ డ్యాములు పూర్తి చేశానన్నారు. జానకిపురం బికేరు వాగులో కూడా చెక్ డ్యాం నిర్మిస్తానన్నారు. తను ఎమ్మెల్యే కాకముందే అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామంలో 25 కోట్లతో గిడ్డంగుల గోదాం కట్టించడం జరిగిందన్నారు . అడ్డగూడూరు మండలానికి త్వరలో బునాది గాని కాలువ తీసుకొచ్చే బాధ్యత నాదన్నారు. తుంగతుర్తి లో కొత్త మండలాలుగా ఏర్పడిన మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అతి త్వరలో సొంతభవనాలు ఏర్పాటు చేసే బాధ్యత నాదన్నారు. ఈ వర్షాకాలం సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున ప్రతి రైతు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించకుండా ప్రభుత్వము నిర్వహిస్తున్న సంఘాల వద్దనే వడ్లను విక్రయించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగాచారి. కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ చేడే చంద్రయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగయ్య, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, బాలెంల సైదులు, బాలెంల సాగర్, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్లు బ్యాంక్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

## "మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన" ఎమ్మెల్యే మందుల సామెల్



**అడ్డగూడూర్: సెప్టెంబర్ 28 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ గ్రామాని చెందిన జూనియర్ లైన్మెన్ షేక్ మోసిన్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం చేసినారు. అనంతరం ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. అదేవిధంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చే విధముగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలబోయిన లింగయ్య యాదవ్ , గ్రామ శాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిత్తలూరు హనుమంతరావు, మాజీ సర్పంచి రమేష్, కూటికంటి రమేష్, చిత్తలూరు అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మందుల సోమయ్య, చిత్తలూరు కృష్ణ, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడారి ఉపేందర్ , బూతు అధ్యక్షులు షీల లింగమల్లు, చిత్తలూరు వెంకన్న, దర్శనాల యాదగిరి, ఖమ్మం పార్టీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## హైడ్రా బడా బాబులకు కొమ్ముకాస్తూ పేద ప్రజలపై ప్రతాపం చూపుతోంది -ఏం.పి. ఈటల రాజేందర్

**కూకట్ పల్లి,సెప్టెంబర్28 (వార్తాప్రభ):**హైడ్రా బడా బాబులకు కొమ్ముకాస్తూ పేద ప్రజలపై ప్రతాపం చూపుతోందనీ ఈ కారణంగా అమాయకులు బలవుతున్నారని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి శనివారం కూకట్ పల్లి కి చెందిన బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. కూకట్ పల్లి యాదవబస్తీలో నివాసముంటున్న బుచ్చమ్మ అనే మహిళ తన



పిల్లలకు ఇచ్చిన ఇళ్లను హైడ్రా కూల్చేస్తారన్న భయంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ బుచ్చమ్మ నివాసానికి విచ్చేసి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీకు అండగా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హైడ్రా అనవసరంగా ఒక ఆడబిడ్డ నిండు ప్రాణాన్ని తీసుకుందని,ప్రభుత్వం యొక్క పనితీరు పేద మధ్యతరగతి ప్రజల విషయంలో కక్షపూరితంగా, నిరంకుశంగా ఉందని, బడా బాబులకు కొమ్ము కాస్తున్నారని పక్షపాత ధోరణి వహిస్తుందని హైడ్రా పై మండి పడ్డారు. హైడ్రా బాధితులకు మేము అండగా ఉంటామని వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఈటెల రాజేందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్,మాధవరం కాంతారావు,సురభి రవీంద్రరావు, మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు దశల తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

■ తెలంగాణ ఉద్యమకారుల(ఏజిబేటర్స్) సమితి(టియుఎస్) డిమాండ్. ■ జవహర్ నగర్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వెల్లడి. ■ పాల్గొన్న వివిధ ప్రజాసంఘాలకు చెందిన నేతలు, ఉద్యమ కారులు.



**జవహర్ నగర్, సెప్టెంబర్,28: (వార్తా ప్రభ)**తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల సమితి(టియుఎస్) ఉద్యమ కారులు మరియు ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. భహుజన సత్త నాయకుడు, టియుఎస్ నేత బండకింది సింగరాయ గౌడ్ అధ్యక్షతన 2024, సెప్టెంబర్-28, శనివారం రోజు మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్ లోని ఎస్సీ దళిత సంక్షేమ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం తొలి దశలో 369 మంది, మలి దశలో సుమారు 1200 మంది అమరులైనారనని, ఇంకా 400 మంది ఆచూకి తెలియలేదని అన్నారు. గత ప్రభుత్వం ఉద్యమకారులను, కళాకారులను బాగా వాడుకొని, అతి ఘోరంగా వారిని త్రొక్కివేశారని వెల్లడించారు. 600 మంది ఉద్యమకారులకు కొన్ని సదుపాయాలు కల్పించి, మిగతా 600 మందిని గాలికి వదిలేశారని ఆరోపించారు. అందుకే ఉద్యమకారులు శ్రమించి బిఆర్ఎస్ ను ఓడగొట్టడానికి కీలకపాత్ర పోషించారని స్పష్టం చేశారు. ఆర్థిక భారం పడకుండా పరిష్కరించే సమస్యలలోఉద్యమకారులను, కళాకారులను గుర్తించి, వారికి తామ్ర పత్రాలు అధికారికంగా అందజేయాలని, ఉద్యమకారుల బోర్డును విస్తృత ప్రాతిపదికన అధికారికంగా ఏర్పాటు చేయాలని, ఉచిత బస్ పాసులు (భార్యాభర్తలకు) ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించే పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని భర్తీల్లో 2% రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా ఆర్థిక భారం పడే సమస్యలలో ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలాల్లో 4 గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల్లో ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా రూ.30,000/- గౌరవ వేతనాన్ని, పెన్షన్గా ప్రతి నెల ఇవ్వాలని,అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని,ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఇవ్వాలని ఉద్యమకారులు ఏదైనా వ్యాపారం / వృత్తి చేసుకోవడానికి 1 కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని తధితుర డిమాండ్లతో పాటు స్థానిక ఉద్యమకారులు, ప్రజాసంఘాల నేతలు ప్రతిపాదించిన కొన్ని ప్రజలకు సంబందించిన మౌలిక సమస్యలు, తప్పుడు కేసులపై వెల్లడించిన న్యాయమైన, ప్రజాస్వామికమైన డిమాండ్లను టియుఎస్ నేత కళ్ళెపు చంద్రన్న ప్రకటించారు. భవిష్యత్తులో వీటి సాధనకు సమిష్టిగా ఉద్యమించే క్రమంలో టియుఎస్ కు సహకారం ఉండాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి, జి.యాదగిరి, మోత్కూరు మల్లేష్, ఉద్యమ కళాకారుల వేదిక డోలక్ యాదగిరి, ఏ.యాదగిరి తధితరులు ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారుల కృషి వెలకట్టలేనిదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం ఇస్తామన్నారని, ఇది హర్షించదగిన విషయమే నని అన్నారు. కాని ఇల్లు నిర్మించుకునే స్థితిలో ఏ ఉద్యమకారుడు లేడని, ఉద్యమంలో శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, ఉద్యోగపరంగా ఎంతో నష్టపోయారని పేర్కొన్నారు ఉద్యమకారులకు ఈ క్రింది సమస్యలు వెంటాడి వేదిస్తునావని, పై వాటిని అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించగలరని సూచించారు. ఈపై సమావేశంలో పిడిఎం చంద్రమౌళి, పికెఎం జాన్, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, టివిఐవి మబ్బుబాలు, ఐపిఓడబ్ల్యూ పి.సునిత, పెల్లూరి సీతక్క, జి.ఉపేంద్ర, అభ్యుదయ, కవి, కళాకారుడు ఎస్.కె.మీరా, ఇఫ్టూ శివబాబు, ఇఫ్టూ శ్రామిక స్పందన షేక్ షావలి, బీఎస్పీ యాకస్వామి, బీసినేత వడ్డెర నర్సన్న, ఏ.ఆశయ్య, పాత్రికేయ మిత్రులు విష్ణు, కొన్నే వేణు తధితురులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# "సేవా పక్వారా"లో విజయవంతమైన బ్లడ్ డొనేషన్!!

■ రక్తదానం ప్రాణదానంతో సమానం ■ రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి: సెప్టెంబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా తలపెట్టిన "సేవా పక్వారా"లో బ్లడ్ డొనేషన్ క్యాంప్ విజయవంతం కావడం హర్షించదగిన విషయమని ప్రశంసించారు రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ రావు సూచన మేరకు పెద్దపల్లిలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం, విజయవంతం కావడం శుభ పరిణామం అని, సమాజం పట్ల పౌరుల బాధ్యతను తెలియజేస్తున్నదని సంతోషం వ్యక్తం చేశారు సంధ్యారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. దేశానికి నరేంద్ర మోడీ వరసగా మూడోసారి ప్రధాన కావడం ప్రజల అదృష్టమని, ఆయన పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్యాతం వెంకటరమణ, రాజేశ్వరరావు, సంపత్, సుమంత్, సంతోష్, రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏండ్ల ప్రజా సమస్యలకు పరిష్కారం దిశగా అభివృద్ధి పనులు

■ కార్పొరేటర్ రాగం,అధికారులతో కలసి నాలా విస్తరణ,డ్రెయినేజీ, రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించిన ఏం.ఎల్. ఏ.గాంధీ

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 28 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న నాల విస్తరణ పనులను,పలు రోడ్ల ను మరియు డ్రైనేజి వ్యవస్థను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మరియు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల తో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగినదని, పనులు తుది



దశలో ఉన్నాయని,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని, త్వరలో నే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామన్నారు,పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని,నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు.కల్వర్ట్ నిర్మాణము పై అధికారులకు సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగినది.ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుంది అని,ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు,వాహన దారులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని,త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని,శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి లో అనేక రోడ్లు,లింక్ రోడ్లు,ఫ్లై ఓవర్ లు,అండర్ పాస్ లు నిర్మించి ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం కృషి చేశామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజలకు అన్ని రకాల మౌళికవసతుల కల్పనకు కృషి చేస్తున్నాం అని, మౌళికవసతులు కల్పించడంలో ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తకుండా చూస్తున్నాం అని,నాల విస్తరణ పనులు చేపట్టడం వలన వర్షాలకు పెద్దగా ఇబ్బంది ఏమి కలగలేదు అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ జి కే డి ప్రసాద,ఆనంద్,డిఈ భాస్కర్,ఏఈ సంతోష్ రెడ్డి,మరియు మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్,జనార్దన్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రెస్ క్లబ్ నిర్మాణముకు స్థలం ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన" అడ్డగూడూర్ మండల రిపోర్టర్స్

**అడ్డగూడూరు సెప్టెంబర్ 28 (వార్త ప్రభ)**అడ్డగూడూరు ప్రెస్ క్లబ్ కు రెండు గుంటల స్థలం నిర్మాణం కొరకు ఇప్పించాలని 5 లక్షల రూపాయల నిధులు మంజూరు ఐ ఉన్నాయని తెలియజేస్తూ అడ్డగూడూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ ఆధ్వర్యంలో విలేకరులతో కలిసి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడియం సంజీవ ఎమ్మెల్యే మందుల సామెల్ తో మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ 5 లక్షల రూపాయలు మంజూర్ అయి ఉన్నాయి స్థలం లేకపోవడంతో నిధులు ల్యాప్స్ అవుతాయని విన్నవించుకోవడం



జరిగింది ప్రెస్ క్లబ్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందుచేత ప్రెస్ క్లబ్ స్థలం మంజూరు చేయించాలని వివరించారు . ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో ప్రెస్ క్లబ్ స్థలానికి, నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలేకరులు బాలకృష్ణ, వెంకన్న మహేష్, అనిల్, సతీష్, భాస్కర్, ఉపేందర్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## సి.సి.రోడ్డు నిర్మాణ పనులను కాలని వాసులతో కలసి పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ కేశవనగర్ మరియు గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్కు వారు సూచించారు.డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్,బాలకృష్ణ,హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద,నగేష్,ఆనంద్, సుధాకర్,బాలయ్య, యాదయ్య,ఎల్లమ్మ, పద్మ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చిర్రగూడూరు గ్రామస్తులు

### మృతుని కుటుంబానికి 31,500/- రూపాయల ఆర్థిక సాయం



**అడ్డగూడూరు: సెప్టెంబర్ 28 (వార్త ప్రభ)**అడ్డగూడూర్ మండల పరిధిలోని చిర్రగూడూర్ గ్రామాని చెందిన షేక్ మోసిన్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ చికిత్స పొందుతూ మరణించిన మృతుని కుటుంబానికి అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు మానవత దృక్పథంతో 31, 500 /- రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చిత్తలూరి సోమనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిత్తలూరు హనుమంతరావు, మాజీ సర్పంచి రమేష్, కూటికంటి రమేష్, చిత్తలూరు అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మందుల సోమయ్య, చిత్తలూరు కృష్ణ, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడారి ఉపేందర్ , బూతు అధ్యక్షులు షీల లింగమల్లు, చిత్తలూరు వెంకన్న, దర్శనాల యాదగిరి, ఖమ్మం పార్టీ నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరం విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులు

**-సిద్ధార్థ కళాశాల అధ్యక్షులు గొట్టేముక్కుల పెద్ద భాస్కరరావు**

**కూకట్ పల్లి,సెప్టెంబర్28 (వార్తాప్రభ):**అన్ని రంగాలలో రాణిస్తున్న నేటితరం విద్యార్థులు భావితరాలకు మార్గదర్శకులని సిద్ధార్థ ఉమెన్స్ కళాశాల అధ్యక్షులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు పేర్కొన్నారు. కూకట్ పల్లి లోని సిద్ధార్థ ఉమెన్స్, కోయెడ్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం కూకట్ పల్లి అశోక గార్డెన్ లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్నాతకోత్సవ దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిద్ధార్థ కళాశాల చైర్మన్ జి నాగయ్య,కళాశాల ప్రెసిడెంట్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, డైరెక్టర్లు మధుసూదన్ రావు, అరవింద్ రావు,విష్ణువర్ధన్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ భరత్, కళాశాల ప్రిన్సిపాల్స్ పద్మప్రియ, చంద్రశేఖర రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్య వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి అన్నారు. నేటి విద్యార్థులు సైతం అన్ని రంగాలలో రాణిస్తూ ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ముందుకు వెళ్లడం అభినందనీయమని చెప్పారు. విద్యార్థులు తమ అనుకున్న లక్ష్యాలను చేరుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఉమెన్స్ విద్యార్థిని విద్యార్థులు పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎడిటోరియల్

## జగన్ ని పూర్తిగా కట్టడి చేసినట్లేనా ?

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దగ్గరలో నాలుగు నెలలు పూర్తి అవుతాయి. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చినా జగన్ ఈ మధ్యకాలంలో చాలా జిల్లాలు తిరిగారు. మొదట్లో ఆయన తన పార్టీ క్యాడర్ కి ధైర్యం చెప్పడానికి టూర్లు చేశారు. ఆ తరువాత విశాఖ అచ్యుతాపురంలో జరిగిన ప్రమాద బాధితులను పరామర్శించడానికి వెళ్లారు. ఇక వరదలు వచ్చి ఏపీలో బెజవాడ గోదావరి జిల్లాలు అన్నీ కూడా ఇబ్బందులు పడితే ఆయా చోట్ల జగన్ పర్యటించారు. ఈ నేపథ్యంలో జగన్ ని చూసేందుకు జనాలు పెద్ద ఎత్తున వచ్చారు. జగన్ సైతం మీడియా ముందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద ఘాటైన విమర్శలు చేశారు. ఆయన కూటమిని వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నిలదీస్తూ వస్తున్నారు. అయితే ఇది ఒక విధంగా కూటమి ప్రభుత్వానికి చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారింది అని అంటున్నారు. దాంతో బాబు వ్యూహం అనుకోవాలో లేక యధాలాపంగా వచ్చిన లడ్డూ ప్రసాదం ఇష్యూవో తెలియదు కానీ ఇపుడు అదే ఆయుధంగా చేసి జగన్ మీద ప్రయోగించారు.అని అంటున్నారు. దాంతో ఒక ప్రధాన వర్గానికి జగన్ ని దూరం చేసే ఎత్తుగడ ఇదని వైసీపీ ఆరోపణలు చేసింది. కానీ వైసీపీ దీని నుంచి బయటపడలేకపోతోంది. తిరుమలకు వెళ్ళి జగన్ దీని విషయంలో వైసీపీని తనను ఒడ్డున పడవేసుకునే కార్యక్రమం చేయాలనుకుంటే దానికి కూడా విరుగుడు మంత్రం కూటమి కనిపెట్టింది. ఫలితంగా జగన్ తిరుమలకు వెళ్ళలేకపోయారు. ఆయన తాడేపల్లిలోనే తన ఇంట్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇది ఒక విధంగా చంద్రబాబు కూటమి ప్రభుత్వం విజయమే అని చెప్పాలి. జగన్ తిరుమల వస్తే అడ్డుకుంటామని హిందూ సంఘాలు హెచ్చరికలు ఆందోళన నేపథ్యంలో జగన్ తన పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది అని అంటున్నారు. ఇక జగన్ విషయంలో కట్టడి చేయడం ద్వారా కూటమి పై చేయి సాధించింది అని భావించాలి. సరే ఈ ఇష్యూ కనుక ఇంకా కొనసాగినా లేకపోయినా జగన్ ఏ జిల్లాకు అయినా పర్యటనకు వెళ్తే వైసీపీ లీడర్లను హౌజ్ అరెస్ట్ చేసి జగన్ ని ఒంటరి చేసి ఆందోళనలకు పిలుపు ఇస్తే ఆయన రాకుండానే ఉండిపోవాల్సి వస్తుంది. విషయం తెలిసింది కాబట్టి ఇదే తీరున కూటమి పెద్దలు ఆలోచించవచ్చు. జగన్ తిరుమల పర్యటన విషయంలో జరిగినట్లుగానే ఇక మీదట జిల్లా పర్యటనలలో జరుగుతాయా అంటే జరగవచ్చు అని అంటున్నారు. ఎందుకంటే ఆందోళనలు చెలరేగుతాయి ఉద్రిక్తలు తలెత్తుతాయి అని ప్రభుత్వం చెప్పి పెద్ద ఎత్తున పోలీసులను మోహరిస్తే ఇదే సీన్ రిపీట్ అవుతుంది. అలా జగన్ ని తాడేపల్లికే పరిమితం చేయాలన్నది కూటమి పెద్దల ఎత్తుగడ అయినా ఆశ్చర్యం లేదు. ఇది రాజకీయం ప్రత్యర్థిని అలాగే నిలువరించాలని చూస్తారు. మరి వైసీపీ అధినాయకత్వం అయితే చేతులెత్తేసి ప్రెస్ మీట్లు పెట్టి ఉన్న చోటనే ఉండిపోయినంతకాలం ఇదే తీరు సాగుతుంది అని అంటున్నారు. సో వైసీపీ కట్టడి చేయబడుతుందా లేక కట్టలు తెంచుకుని ముందుకు వస్తుందా అన్నది కాలమే నిర్ణయించాల్సి ఉంది.

## కొలికపూడి పై చర్యలు తీసుకోండి

### – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు వినతిపత్రం

### అందజేసిన జర్నలిస్టు సంఘ నేతలు

**అమరావతి/తిరువూరు సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జర్నలిస్టుల పై దుర్భాషలాడి, బెదిరింపులకు గురి చేసిన తిరువూరు ఎమ్మెల్యే



కొలికపూడి శ్రీనివాసరావు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల సంఘ నేతలు టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యా లయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య లకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ జరిగిన సంఘటన తన దృష్టిలో ఉందని, ఆలోచన చేస్తున్నామని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని అన్నారు.. జర్నలిస్టులకు అండగా కూటమి ప్రభుత్వ ఉంటుందని, విలేకర్లు ఎవరూ అధైర్య పడొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఏంపీఏ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు, ఉపాధ్యక్షుడు మరకాల గోపి మరియు వివిధ జర్నలిస్ట్ సంఘాల పెద్దలు,పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## చిన్నారులు- చిరు దివ్వెలు



తీగలాంటి మనసులు
తేనెలాంటి పలుకులు
చిన్నారుల తనువులు
సుతిమెత్తని చిగురులు
వెలుగులీను ప్రమిదలు
వెన్నెలమ్మ జల్లులు
పిల్లలే ఇంటిలో
మల్లెలే తోటలో
సత్యమే మాటలో
రాజులే కోటలో
చిన్నారి బాలలే !
జగతిలో భానులే!
తారకలు మింటిలో
కనుపాపలు కంటిలో
ఇలవేల్పుల సమమే
చిన్నారులు ఇంటిలో

**-గద్వాల సోమన్న**
9966414580

## అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే ప్రోగ్రాం

### రెండు కిలోమీటర్స్ నడక

**కాకినాడ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకినాడ అపోలో హాస్పిటల్స్ వారు వరల్డ్ హార్టు డే సందర్భంగా అపోలో వైద్యులు ,నర్సింగ్ సిబ్బందిచే రెండు కిలోమీటర్ల నడక నిర్వహించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ కాకినాడ యూనిట్ సీఈఓ ఐ వి రమణ మాట్లాడుతూ ఈ వరల్డ్ హార్ట్ డే ఎందుకు నిర్వహించారో తెలియచేసారు .ఈసందర్భంగా డాక్టర్ తంగెళ్ల వెంకటేశ్వరరావు కార్డిఓలోజిస్ట మాట్లాడుతూ ఇప్పుడు హార్టు కంప్లైంట్స్ బాగా చిన్న వారిలో కూడా వస్తున్నాయని ఆహారం వీలైనంతవరకు ఇంట్లోనే తినాలని బయట ఆహారం ఎక్కువ తీసుకునేవారు గుండె వ్యాధులకు గురవుతున్నారని అందుచేత ఆహారం బయట తీసుకోడం మానివేయాలి తెలిపారు. ఈ వరల్డ్ హార్ట్ డే నడకలో కైట్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, విద్యార్థినిలు, హరిత కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, విద్యార్థినిలు,నేషనల్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు, విద్యార్థినిలు,పైడా కాలేజీ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్ పాల్గొని అపోలో హాస్పిటల్స్ నుండి బయలుదేరి బాలాత్రిపురసుందరి ప్రక్కగా వెళ్లి వివేకానంద పార్కు చేరుకొని పార్కులోని వ్యాయామం కోసం నడిచేవారికి, నర్సింగ్ స్టూడెంట్స్ కు అపోలో హాస్పిటల్స్ కార్డియోలాజిస్టులు వ్యాయాయం గురుంచి మాట్లాడారు.అపోలో హాస్పిటల్స్ సీఈఓ రమణ అందరికి ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమల పవిత్రతను,శ్రీవారి ప్రసాదం విశిష్టతను,టీటీడీ పేరు ప్రఖ్యాతలను మంటగలిపిన ఎన్డీయే ప్రభుత్వం

- చంద్రబాబు పాపాల ప్రక్షాళన కోసం విజయవాడ పశ్చిమ ఇంచార్జ్, పొలిటికల్ అడ్వైజారీ కమిటీ మెంబర్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- శనివారం 1 టౌన్ బ్రాహ్మణ వీధి లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కొత్తగుళ్లు నందు ప్రత్యేక పూజలు నిర్వహణ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వివాదం రాను రాను ముదురుతోంది.నిన్నా మొన్నటి వరకు నోరు మెదపని నగర వైసీపీ నాయకులు నేడు రోడ్డెక్కారు. చంద్రబాబు నాయుడు కి వ్యతిరేకంగా పూజలు ద్వారా ఎదురుదాడికి దిగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుపతి లడ్డు తయారీ విషయం లో జరగనిది జరిగింది అన్ని చెప్పడం, తిరుపతి లడ్డు యొక్క పవిత్రతను విశిష్టతను తగ్గించడం, తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి పవిత్రత తగ్గించే విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్ర బాబు నాయిడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఎవరైనా గాని ఎవరైనా తప్పు చేస్తే వారిపై చర్యలు తీసుకోవాలి గాని ఆరోపణలు చేయకూడదని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు పార్టీ సమావేశం లో తిరుపతి ప్రసాదం అపహాస్యం చేసేవిధంగా మాట్లాడడం చాలా బాధాకరం అన్ని అన్నారు. చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు పై మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి చాలా క్లుప్తంగా వివరించారన్నారు. నాణ్యమైన నెయ్యి మరియు సామాగ్రి వాడుతున్నామని అన్ని పరీక్షలు చేసి సర్టిపై చేసామని తెలిపిన వ్యక్తి చంద్రబాబు నాయుడు నియమించిన ఈఓ శ్యామలరావే అన్నారన్నారు. టీటీడీ వెబ్సైట్ లో దీని పొందుపరిచారని అన్నారు తరువాత జులై అది వెజిటల్ ఫాట్ అన్ని చెప్పారన్నారు. సెప్టెంబర్ లో నేనే నరేంద్ర మోడీ కన్నా సీనియర్ నాయకుడుని అన్ని చెప్పుకు తిరిగే చంద్రబాబు ఆనిమల్ ఫాట్ అన్ని మాట మార్చారు. నిజంగా తిరుపతి వెంకటేశ్వర స్వామి పై నారా చంద్రబాబు నాయుడుకి నమ్మకం ఉంటె వెంకటేశ్వర స్వామి యొక్క పవిత్రతను తగ్గించేవాడు కాదన్నారు. తిరుపతిని, వెంకటేశ్వర స్వామిని, తిరుపతి లడ్డుని అవమానించిన నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అనర్హుడు. స్టాండర్డ్ వాల్యూస్ లేని ట్రక్ లను వెన్నకి పంపించామని ఈఓ శ్యామలరావు చెపితే నారా చంద్రబాబు నాయుడు ఏమో లడ్డు తయారీలో వాడరంటారు. తిరుపతికి ఈఓ శ్యామలరావా లేదా నారా చంద్రబాబు నాయుడా అని ప్రశ్నించారు. గత అయిదు సంవత్సరాలలో టిటిడి అధికారుల ఆహ్వానం మేరకే జగన్ మోహన్ రెడ్డి తిరుపతికి వెళ్లారు. ప్రతి సంవత్సరం జగన్ మోహన్ రెడ్డి వెళ్తూ ఉండేవాళ్లు అలంటిది నిన్న జగన్ మోహన్ రెడ్డి తిరుపతి వెళ్తానంటే ఇబ్బందులు ఇప్పుడు కల్పిస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండి కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గతంలో టిటిడి ఈఓ మరియు అధికారుల ఆహ్వానం మేరకు జగన్ మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించినప్పుడు మీరు చూడలేదా, ప్రతి పక్ష నాయకుడుగా ఉన్నపుడు కొండా పైకి నడుచుకొని వెళ్లి దర్శనం చేసుకున్నప్పుడు మీరు చూడలేదా అప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయని అన్ని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేవలం చంద్రబాబు నాయుడు చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి ఇబ్బందులు పెడుతున్నారు అయన గుడికి వెళ్లకముందే ఆయనతో పాటు ఉండే ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, ఇతర నాయకులకు జగన్ మోహన్ రెడ్డి కి అనుమతి లేదని మీరు పాల్గొనవద్దని నోటీసులు ఇచ్చారు, ఒక మాజీ ముఖ్యమంత్రి తిరుపతి వెళ్తుంటే అనుమతి ఇవ్వరా ? వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకోనివరా అన్ని కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. హిందూ మతం ముసుగులో రాష్ట్రాన్ని ముక్కలు చేసే విధంగా ఈ కూటమి ప్రభుత్వం ప్రవర్తిస్తుందని ఇది చాలా బాధాకరమని దీనిపై ఖండన వ్యక్తం చేసారు. గతంలో నాణ్యత పరీక్షలకు నెయ్యిని మైసూరుకు పంపించేవారని కానీ ఎప్పుడు లేని విధంగా నేడు గుజరాత్ కి పంపించారని దీనిలో కుట్ర కోణం దాగి ఉందని అన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బ తీయడానికి తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిష్టతను తగ్గించడానికి కుటం ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది దీని ప్రజలందరూ గమనించాలని ప్రజలందరూ తిప్పి కొట్టాలన్నారు రాష్ట్ర ప్రజలందరూ మంచిగా ఉండాలని, చంద్రబాబుకి మైండ్ బాగు చేయాలనీ చంద్రబాబుకి బుద్దిని మార్చాలని, వెంకటేశ్వర స్వామి అపవాదాలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండడం దౌర్భాగ్యం అన్ని వెంకటేశ్వర స్వామి ని నేడు కొలిచినట్లు తెలిపారు. వెంకటేశ్వర స్వామీ అశీసులతో ఎవరైతే లడ్డు విషయం లో తప్పుగా మాట్లాడిన ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారని హిత బోధ చేసారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , శాసనమండలి సభ్యులు ఎమ్ డి రుహుల్లా , కార్పొరేటర్లు, మాజీ చైర్మన్ లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిన వెంకట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు పోతిన వెంకట మహేష్ ఆనాడు పక్కలో బల్లెం

- నేడు పక్కనే ఉన్నాగాని ముకుతాడు వేసిన కళ్లెం
- ఉద్యమాల్లో వెంట నడుస్తున్నాగాని ప్రెస్ నోట్ లో కనీసం పోతిన పేరు రాయని వైనం

**(యేమినేని వెంకట రమణ)**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒకనాడు ఆనాటి ముఖ్యమంత్రి, స్థానిక మంత్రి ఎవ్వరినీ వదలకుండా వైసీపీ నాయకుల పక్కలో బళ్ళెంలా.. కంట్లో నలుసులా ప్రశాంతత లేకుండా అల్లాడించిన నాటి జనసేన పార్టీ నాయకులు పోతిన వెంకట మహేష్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెల్సిందే.......అదే మహేష్ వైసీపీ గూటికి చేరి సుమారు నాలుగు నెలల అవుతున్నా.. ముకుతాడు వేసిన కళ్లెం లా పోతిన స్థితి మారిందనే ప్రచారం జరుగుతోంది..తనకు తానుగా వైసీపీ నాయకులని చెప్పుకోవడమెగాని అధికారికంగా ఎలాంటి పదవీ బాధ్యతలు చేపట్టిన దాఖలాలు లేవు. శనివారం విజయవాడలో కొత్తగుళ్ల ప్రాంగణంలో జరిగిన అధికార ఎన్డీయే ప్రభుత్వ వ్యతిరేకంగా చేపట్టిన ప్రక్షాళన పూజాల్లో నాటి శత్రువునేటి మిత్రులు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు పక్కనే నిలబడి నిరసన పూజలు నిర్వహించారు. మూడు సింహాలు మాయం విషయం భుజం భుజం రాసుకోగానే ఆటకెక్కిందా......వెల్లంపల్లి పై ఎన్నెన్నో ఆరోపణలు చేసిన విషయాలన్నీ" తూచ్" అయ్యాయా... ఉప్పు నిప్పు పక్కపక్కనే ఉన్నా...చిటపటలు అణగారిన పోయాయా..... వీటన్నింటినీ ఒక్కటే సమాధానం అన్నట్లుగా వెల్లంపల్లి శ్రీనివాసరావు కార్యక్రమం నుండి శనివారం విడుదల చేసిన నిరసన పూజలకు సంబంధించిన ప్రెస్ నోట్ లో వైసీపీ నాయకులు పేర్లు అన్ని రాసినా పోతిన వెంకట మహేష్ పేరు ప్రస్తావన లేకపోవడం గమనార్హం. అంటే మాజీ మంత్రి వెల్లంపల్లి కి మహేష్ వైసీపీ నాయకులుగా గుర్తించడం ఇష్టం లేదనేది బహిరంగంగా స్పష్టమౌతుందని అతి సానాన్యులక్కూడా అర్థమౌతొంది.

## 500 మంది వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

- ముందే క్షేత్ర స్థాయిలో ఇంటింటికి తిరిగి ఆధార్ కార్డుల ప్రామాణికంగా టోకెన్లు అందజేత
- పాత్రధారులు దాతలకు,సూత్రధారి బొమ్మసాని సుబ్బారావు కి లబ్ధిదారుల అభినందనలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఊర్మిళ నగర్, కబేళా ప్రాంతాలలో ఇటీవల వరద ముంపులో తీవ్రంగా నష్టపోయిన పేద కుటుంబాలకు పండిట్ రవిశంకర్ గురుదేవ్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ , అమెరికా సెయింట్ లూయిస్ కు చెందిన ఎన్ ఆర్ ఐ సంస్థ ధ్వని ఆధ్వర్యంలో 500 కుటుంబాలకు నిత్యవసర సరుకులు దుస్తులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు...... ఈ కార్యక్రమానికి సంస్థ నిర్వాహకులు నాగిరెడ్డి, తెదేపా నేత బొమ్మసాని సుబ్బారావు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బట్టల కిట్లు పంపిణీ చేయగా గొల్లపూడి పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలు వరద ముంపు బారిన పడిన పేద మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారికి ఇలా ఎన్ఆర్ఐ సంస్థలు, ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి సాయం చేయటం శుభపరిణామని ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పల్లె పట్టణ ప్రాంతాలకు చెందిన యువత ఉద్యోగాలకై అమెరికా దేశంలోని సెయింట్ లూయిస్ నగరంలో స్థిరపడ్డ తెలుగు వారందరూ కలిసి ధ్వని స్వచ్ఛంద సంస్థ పేరుతో ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశామని దీని ప్రధాన ఉద్దేశం తెలుగు రాష్ట్రాల్లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి చేదోడు వాదోడుగా తమ వంతు సహాయం చేయడానికి ఎన్ ఆర్ ఐ యువకులు తమ ఆదాయంలో కొంత సేవ కోసం వినియోగిస్తున్నారని దానిలో భాగంగానే ఈ వరదముా ప్రాంతాల్లో సుమారు 25 లక్షల వ్యయంతో పలు సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని సంస్థ నిర్వాహకులు నాగిరెడ్డి పేర్కొన్నారు..కాగా క్షేత్ర స్థాయిలో ముందుగానే ఆధార్ కార్డుల ప్రామాణికంగా టోకెన్లు ఇచ్చి ఎలాంటి తోపులాట లేకుండా నిత్యావసర సరుకుల కిట్లు అందించిన పాత్రధారులు దాతలు, సూత్రధారి బొమ్మసాని సుబ్బారావు లని లబ్ధిదారులు అభినందించారు. తెదేపా సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు తో పాటుగా నాగిరెడ్డిబి ఎన్ ఆర్ ఐ ధ్వని స్వచ్ఛంద సంస్థ బాధ్యులు.తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద బాధితుల సర్వేలు సరిగ్గా జరగలేదనే అపవాదు మన ప్రభుత్వంకి మనకొద్దు

- క్షేత్ర స్థాయిలో సర్వేలు జరిగేలా చర్యలు చేపట్టండి
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి జనసేన పార్టీ నాయకులు వినతిపత్రం అందజేత

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద



బాధితుల సర్వేలు సరిగ్గా జరగడం లేదనే అపవాదు మన ప్రభుత్వానికి, మనకొద్దని క్షేత్ర స్థాయిలో పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు తిరుపతి అనూష ఆధ్వర్యంలో పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ ని కలిసి వరద బాధితుల సర్వే సరిగ్గా జరగలేదని అదేవిధంగా జరిగిన వాళ్ళకి కుడా కొంతమందికి డబ్బులు పడలేదని, బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలియజేసి ఒకసారి రిబిసర్వే చేపించాలని వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ప్రచార కమిటీ, విజయవాడ అర్బన్ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్,జనసేన పార్టీ 45వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము గోవిందమ్మ, 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్, 56 డివిజన్ అధ్యక్షులు ముద్రబోయిన దేవకి, పసుపులేటి నాగకృష్ణ, సుధా బత్తుల సూరిబాబు, ఎస్ ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు భగత్ సింగ్.కి జనసేన పార్టీ నాయకుల ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అమర వీరుడు భగత్ సింగ్ త్యాగాలు మరువలేనివిఅయన పోరాట పటిమను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలిజనసేన పార్టీ నాయకురాలు, విజయవాడ 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష పిలుపునిచ్చారు.శనివారం భగత్ సింగ్ జయంతి సందర్భంగా సితార కన్వెన్షన్ పక్కన వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భగత్ సింగ్ త్యాగాలు మరువలేనివి అని కొనియాడారు. అయన పోరాట పటిమ నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నరనరాల్లో దేశభక్తి అణువణువునా స్వతంత్రం సాధించాలనే కాంక్ష, పట్టు విడువని పోరాట పటిమ, పోరాటం అంటే ఇలానే చేయాలని భావితరాలకు చాటి చెప్పిన గొప్ప వీరుడు భగత్ సింగ్ అని కొనియాడారు. అయన ఆలోచనలు, ఆశయాలు, ఆవేశం యువతకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్, 45వ డివిజన్ అధ్యక్షులు బొమ్మ గోవిందమ్మ, 49వ డివిజన్ చిన్నబాబు, 56వ డివిజన్ ముద్రబోయిన దేవకి దేవి, పశ్చిమ నియోజకవర్గం ఐటీ కో ఆర్డినేటర్ మంతాపురం రాజేష్ పసుపులేటి నాగకృష్ణ, తిరుమారెడ్డి గణేష్, సుధా బత్తుల సూరిబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ఆధునికాంధ్ర సాహిత్య రంగంలో తొలితరం కవుల్లో గుర్రం జాషువా అగ్ర గన్యులు

- శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి సెప్టెంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 129 వ జయంతి సందర్భంగా గుర్రం జాషువా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశంలో ఆర్థిక, రాజకీయ విప్లవం కంటే ముందు సాంఘిక విప్లవం రావాల్సిన అవసరం ఉందని నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా చాటి చెప్పారని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి యువత తప్పనిసరిగా చదవాలని, ఆధునికాంధ్ర సాహిత్య రంగంలో తొలి తరం కవుల్లో జాషువా అగ్ర గన్యులని, సమాజం కోసం నిరంతరం కృషిచేసిన మహనీయమూర్తి అని, ఆంధ్ర సాహితీ ప్రియుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని, అంటరానితనంతో అవమానాలను ఎదుర్కొన్న జాషువా హృదయం సంఘసంస్కరణ దృక్పథాన్ని కోరుకున్నదని, సాంఘిక విప్లవం రావాలని కోరుకున్నారని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నాయకుని గుడి గా పిలవబడే అభయాంజనేయ స్వామి సన్నిధిలో దారపనేని , గుత్తి రాజా



**కనిగిరి సెప్టెంబర్ 28 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పరిసర ప్రాంత ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలిచే నాయకుని దేవస్థానం శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో శనివారం కనిగిరి



మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు బాలాజీ జువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చి వరములను ప్రసాదించే అభయాంజనేయ స్వామి దర్శనము ఎంతో పుణ్యాత్మకమని, దేవస్థానం ప్రధాన అర్చకులు విఠపు కుమారస్వామి తెలిపారు. దేవస్థానంలో గుత్తి వెంకటరాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతులు భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. నరసింగు సాంబశివరావు, బండ్ల నారాయణ, గద్దె సుబ్బయ్య, మిరియం సుబ్బరాయుడు, మట్లి రాహుల్ యాదవ్ , పోక నాయుడు బాబు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

# తిరుమల ను స్వార్ధ రాజకీయాల కోసం జగన్ వాడటం నీచం

## ■ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జగన్ మోహన్ రెడ్డి పై ధ్వజం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుమల వెళతానన్న జగన్.. నిన్న సాయంత్రం తనకు అనుమతి ఇవ్వలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందనిమనం అనుకుంటే కాదు... ఆ స్వామి అనుగ్రహిస్తేనే మనం వెళ్లగలమని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న జగన్మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. శనివారం ఉదయం ఆయన పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తన తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి వెంకన్న స్వామి అనుమతి లేదు కాబట్టే జగన్ వెళ్లలేకపోయాడనిబైబిల్ ఇంట్లో చదువుకునే జగన్ కు వెంకన్న మీద నమ్మకం ఉందని డిక్లరేషన్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు.నిబంధనల మేరకు డిక్లరేషన్ అడిగితే రాద్ధాంతం ఎందుకో అర్ధం కవడంలేదన్నారు.నీ ఇంట్లో నీ భార్యని కూడా తిరుమల తీసుకు రాలేవుసిఎం హెూదాలోనే నీఇంట్లో వాళ్లు నీ మాట వినలేదు ఇప్పుడు టిడిపి పై బురద జల్లాలని చూస్తున్నారని దుయ్యబట్టారు.గతంలో తిరుమల ఆలయ పరిసరాల్లో జగన్ చెప్పులు వేసుకుని తిరిగాడు ఇప్పుడు నెయ్యి కల్తీ వివాదంలో మీ పాత్ర ఉందని బుద్దా ఆరోపించారు.అందుకే వైవి సుబ్బారెడ్డి ని వెనుకేసుకు వస్తున్నావుతిరుమల సాక్షి గా తప్పుచేయలేదని చెప్పే ధైర్యం ఉందా?ఆ స్వామి ఆశీస్సులు చంద్రబాబు కి ఉన్నాయి మావోయిస్టు ల దాడి నుంచి వెంకన్న స్వామి చంద్రబాబు ను ఆనాడు కాపాడారు.వైసిపి హయాంలో తిరుమల లో అపవిత్రం జరిగింది.అదే అడిగితే చంద్రబాబు పై విమర్శలు చేస్తావానువ్వు తిరుమల రావడం ఆ స్వామికే ఇష్టం లేదుఅందుకే ఆయన నిన్ను రానివ్వకుండా నీకు నువ్వే ఆగేలా చేశాడని ఎద్దేవా చేశారు.జగన్ జమానాలో అన్ని అవినీతి, అక్రమాలే ప్రభుత్వం వీటి పై విచారణ చేయడంతో జగన్ లో భయం పట్టుకుంది అందుకే ఇప్పుడు ప్రతి అంశాన్ని కుల, మతాల వారీగా వివాదం చేస్తున్నారు.మానవ కులం నీదేంటి..మా అందరిదీ మావన కులమే జగన్ ఇప్పుడు అయినా బుద్ధి తెచ్చుకో.. తీరు మార్చుకో అని హెచ్చరించారు.కలుగులో దాక్కున్న వంశీ, కొడాలినాని లు ఇప్పుడు బయటకి వచ్చారు.మొక్కుబడులు ఉంటే తల నీలాలు ఇస్తారుఈవిషయం కూడా తెలియకుండా చంద్రబాబు గుండు కొట్టించుకుంటారా అని జగన్ అడిగాడు ఆయన ప్రతి యేడాది కోటి రూపాయలు విరాళం ఇస్తారునువ్వు ఒక్క రూపాయి అయినా విరాళం ఇచ్చావా అంటూ బుద్దా జగన్మోహన్ రెడ్డి ని ప్రశ్నించారు.నిన్ను స్వామివారే ఆపారు... నువ్వు రావడం ఆయనకి ఇష్టం లేదు. నామినేటెడ్ పదవుల్లో మొదటి జాబితాలో నీ పేరు లేదని కొంతమంది నన్ను హేళన చేస్తున్నారు. వాగుతున్నారు.లిస్ట్ లతో నాకు పని లేదు...నా గుండెల్లో చంద్రబాబు ఉంటారు.నాకు పదవులు ఇస్తే ఇంకా పని చేస్తా... నేనైతే పార్టీ కోసం, చంద్రబాబు, లేకేష్ కు భక్తుడిగా ఉంటానని బుద్దా ఘంటాపథంగా తేల్సి చెప్పారు.

# జిల్లాస్థాయి పరిక్షలకు ఎంపిక అయిన లుంబిని విద్యార్థులు



**చేజర్ల సెప్టెంబర్ 28 (వార్తాప్రభ)** స్వర్ణాంధ్ర 2047 కు సంబంధించి స్వర్ణాంధ్రను సాధించుటకు రాబోవు ఐదు సంవత్సరాలలో విద్యారంగంలో తీసుకురావలసిన సంస్కరణలు అనే అంశం మీద చేజర్ల మండలం నందు నిర్వహించిన వ్యాసరచన మరియు డిబేట్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికయిన లుంబిని విద్యార్థులు వ్యాసరచనలో కె.హిమ వర్ణ డెబిట్ లో యు.అనూష లుంబిని విధ్యాలయం నుండి ఏంపికయ్యారు.పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుశు భాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# దసరా ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

## ■ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా ఉత్సవాలకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసిన ఏర్పాటల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా దసరా ఉత్సవాలకు జరిగే ఏర్పాట్లను వన్ టౌన్ వినాయకుని గుడి నుండి మొదలుపెట్టి, రథం సెంటర్, కెనాల్ రోడ్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ మాట్లాడుతూ ఉత్సవాలకు మొత్తం 26 ప్రదేశాలలో 32 లక్షల ప్యాకెట్ల త్రాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఎనిమిది ప్రాంతాలలో 150 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు, ఆరు ప్రాంతాలలో 6 క్లాక్ రూమ్స్ ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏ ఏ ప్రదేశాలలో ప్రజలకు సౌకర్యాలు అవసరం ఉంటుందో, ఆ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులు తయారు చేసిన ప్రణాళికలో ఉన్న ప్రదేశాలను పరిశీలిస్తూ ప్రజలకు అవసరమయ్యే ప్రదేశాలలో వసతులు ఏర్పాటు చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నావళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ రామ్మోహన్, జోనల్ కమిషనర్ వన్ రమ్య కీర్తన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు పాపాలు ప్రజలకు తగలకూడదని ప్రత్యేక పూజలు

## ■ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రబాబు తన స్వార్థ ప్రయోజనాల కోసం మతాలు, దేవుడిని కూడా రాజకీయం చేస్తున్నారని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. తిరుమల పవిత్రతను మంటగలిపిన చంద్రబాబు పాపానికి ప్రక్షాళనగా.. సత్యనారాయణపురంలోని శ్రీశ్రీశ్రీ దాసాంజనేయస్వామి ఆలయం నందు శనివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరిగిన అపచారాలు, అరిష్టాలు అన్నీ ఇన్నీ కావని విమర్శించారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు దుర్మార్గపు ప్రచారం చేశారని.. ఆయన చేసిన పాపాలు ఈ రాష్ట్రానికి, ప్రజలకు తగలకూడదనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలలో పూజలకు పార్టీ అధిష్టానం పిలుపునిచ్చినట్లు చెప్పారు. చంద్రబాబు చెబుతున్న నెయ్యిని అసలు వాడలేదని.. అలాంటప్పుడు లడ్డూ ఏ విధంగా కల్తీ అవుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ట్యాంకర్లను వెనక్కు పంపించామని ఈవో శ్యామలరావు స్పష్టంగా చెప్పినా.. బాబు మాత్రం రాజకీయ రంగు పులిమి రాద్ధాంతం చేస్తున్నారని తూర్పారబట్టారు. నెయ్యి శాంపిల్స్ ను సాధారణంగా పరీక్ష కోసం మైసూర్‌లోని సీఎఫ్‌టీఆర్‌ఐ (సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్)కు పంపిస్తారని.. కానీ తొలిసారి గుజరాత్‌లోని ఎన్‌డీడీబీ (నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్)కి పంపడం వెనుక దాగున్న కుట్ర కోణమేమిటని ప్రశ్నించారు. ఇలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు ఈ ప్రభుత్వం వద్ద సమాధానం లేదని.. కనుకనే డిక్లరేషన్ పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



### భగవద్ రామానుజాచార్యులు చెప్పింది అక్షరసత్యం

తిరునామాలు ధరించి ఎవరైతే భక్తి శ్రద్ధలతో స్వామి వారి కైంకర్యాలు, దర్శనానికి వస్తారో.. వారంతా శ్రీవారి భక్తులేనని భగవద్ శ్రీ రామానుజాచార్యులు చెప్పిన మాటలను ఈ సందర్భంగా మల్లాది విష్ణు గుర్తుచేశారు. కొండమెట్లు ఎక్కేటప్పుడు గానీ, దర్శనానికి ముందుగానే ఎవరైతే శ్రీవారి తిరునామం ధరించి ఉంటారో వారంతా స్వామివారి విశ్వాసపాత్రులేనని ఆలయ ప్రామాణిక సూత్రాల్లో భగవద్రామానుజుడు స్వయంగా పొందుపరిచారన్నారు. అనుమానాలుంటే తిరుమల తిరుపతి దేవస్థానం శాసనాలను ఒక్కసారి చదవాలని పచ్చ నేతలకు సూచించారు.

### వైఎస్ జగన్ తిరుపతి వెళ్తుంటే ఎందుకంత భయం..?

మాజీ ముఖ్యమంత్రి శ్రీవారిని దర్శించుకోవడానికి పోలీసుల అనుమతి కావాలా..? అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. వైఎస్ జగన్ తిరుమలకు వెళ్లకుండా నోటీసులు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. జగన్మోహన్ రెడ్డి మొదటిసారి తిరుమలకు వెళ్లడం లేదని.. పాదయాత్రకు ముందు కూడా వెళ్లారని గుర్తుచేశారు. సీఎం హెూదాలో శ్రీవారికి పట్టు వస్త్రాలు కూడా సమర్పించారని చెప్పుకొచ్చారు. ఆయన తండ్రి మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సైతం ముఖ్యమంత్రి హెూదాలో పట్టువస్త్రాలు సమర్పించారని చెప్పారు. అయినా ఆంక్షల పేరిట పోలీసులు అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు దొంగ స్వాములతో ధర్నాలు చేయించే స్థాయికి ఈ ప్రభుత్వం దిగజారిందని ధ్వజమెత్తారు. అయినా బూట్లతో పూజలు, దుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు చేసే చంద్రబాబు మాత్రం పరమ భక్తుడా..? అని నిప్పులు చెరిగారు. చెత్త తరలించే వాహనాలలో దేవతామూర్తుల విగ్రహాలను తీసుకెళ్లింది మీ హయాంలో కాదా..? సమాధానం చెప్పాలన్నారు. బాబు ప్రచార పిచ్చికి పుష్కరాలలో 30 మంది అమాయకులు చనిపోయారని.. అయినా కనీసం పరామర్శించిన పాపాన పోలేదన్నారు. కనుక హిందూ ధర్మం గూర్చి మాట్లాడ నైతిక అర్హత బాబుకి ఏమాత్రం లేదన్నారు.

**అమిత్ షా కుటుంబంపై దాడిని మరిచారా..?** బాబు అధికారంలో ఉండగా తిరుపతిలో మే 11, 2018 న అమిత్ షా పై జరిగిన దాడిని బీజేపీ నేతలు మరిచారా..? అని మల్లాది విష్ణు ప్రశ్నించారు. కుటుంబ సమేతంగా శ్రీవారి దర్శనానికి వచ్చిన అమిత్ షా కాన్వాయ్ ను వెంబడించి మరీ ఆనాడు తిరుపతిలో టీడీపీ శ్రేణులు కర్రలు, రాళ్లతో దాడికి తెగబడింది నిజం కాదా..? బీజేపీ నాయకులు ఒక్కసారి గతం గుర్తుచేసుకోవాలన్నారు. చూస్తుంటే 40 శాతం ఓటు బ్యాంకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఉందన్న భయం చంద్రబాబును వెంటాడుతోందని మల్లాది విష్ణు అభిప్రాయపడ్డారు. కనుకనే వైఎస్ జగన్ ను, గత ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నంలో.. చివరకు వారే దోషులుగా నిలబడ్డారని ఎద్దేవా చేశారు. హిందూ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించదని.. తీరు మార్చుకోకుంటే తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు శర్వాణీమూర్తి, అలంపూర్ విజయలక్ష్మీ, డివిజన్ ఇంచార్జిలు, కోఆర్డినేటర్లు, పార్టీ శ్రేణులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

# ఐటిసి సన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీఆధ్వర్యంలో పిల్లల సమగ్ర వికాసానికి తోడ్పడే అంశాలపై చర్చ




**నెల్లూరు:సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐటిసిసన్‌ఫీస్ట్ డార్క్ ఫాంటసీ ఆధ్వర్యంలో "బిగ్ ఫాంటసీస్ గివ్ వింగ్స్ టు యువర్ ఇమాజినేషన్ (పెద్ద కలలు: మీఊహలకు రెక్కలు తొడగండి)" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. కార్యక్రమంలో ప్యానెల్ చర్చకు మందిరా బేడి, ప్రకాశ రావు (మాజీ ఇస్రో డైరెక్టర్), డాక్టర్ మేఘా మహాజన్ (డిఎం – నిమ్హాన్స్), రెవ. రోహన్ డి అల్మేడా (ప్రిన్సిపాల్, సెయింట్ జోసెఫ్ పాఠశాల) హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా హెూఐటిసి లిమిటెడ్, బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్, ఫుడ్స్ డివిజన్ హెడ్ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంతో, సాంకేతికతతో కళను మిళితం చేయడం ద్వారా పిల్లలలో సృజనాత్మకత ఊహాశక్తిని పెంపొందించటం బ్రాండ్ యొక్క లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతరిక్ష పరిశోధన, విద్యారంగం, మనస్తత్వశాస్త్రం సృజనాత్మక కళల రంగాలకు చెందిన ప్రముఖులతో "ఇంపార్టెన్స్ ఆఫ్ ఇగ్నైటింగ్ ఏ చైల్డ్స్ ఇమాజినేషన్" (పిల్లల ఊహను ప్రేరేపించడం యొక్క ప్రాముఖ్యత)హెూహెూఅనే అంశంపై వివరణాత్మక ప్యానెల్ చర్చ జరిగిందన్నారు. పిల్లల సమగ్ర వికాసానికి కల్పన అనేదిహెూహెూప్రాథమిక అంశంగాఎలా నిలుస్తుంది ,అది సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలను ఎలా పెంపొందిస్తుంది, కొత్త ఆలోచనలను రేకెత్తించడంలో సవాళ్ల ను అధిగమించడంలో వారికి ఏ విధంగాసహాయపడుతుందనే అంశాలనుహెూప్యానెల్ చర్చించింది.

# చిట్టినగర్ శ్రీవారి ఆలయంలో తిరుమలలో కల్తీ లడ్డూ ఘటనకు నిరసనగా ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని48వ డివిజన్లో తిరుపతి స్వామి వారి లడ్డు కల్తీ ఘటనను నిరసిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ ఘటనను నిరసిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా శనివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 48 డివిజన్ జనసేన పార్టీ నాయకులు వేవిన నాగరాజు, భోగవల్లి నరేష్ వారి కమిటీ ఆధ్వర్యంలో చిట్టినగర్ సెంటర్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 111 కొబ్బరికాయలు కొట్టారు. జనసేన మహిళా నేతలు తిరుపతి అనూష, మల్లెపు విజయలక్ష్మి లు ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ఏడుకొండల వెంకటస్వామి క్షమించు స్వామి అని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీడీ కల్తీ లడ్డు వ్యవహారం చాలా బాధాకరమన్నారు. దీనికి తమ అధినేత పవన్ కళ్యాణ్ 11 రోజులుగా ప్రాయశ్చిత దీక్షను చేపట్టారని తెలిపారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు తామంతా మద్దతు తెలుపుతూ పూజలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు తిరుపతి సురేష్, , బోగవల్లి నరేష్, సగురు పిల్ల శ్రీను, ఇల్లా భాస్కర్, నాగోతి సురేష్, దిండి నాని, దుక్కసాంబ, ఆవుల ఆనంద్, దాసిన జగదీష్ పీసా విజయ్, కొల్లు శ్రీను, సిర అనూష, సింగంశెట్టి రాము, మాడుగుల రాజు, బెవర రుద్రయ్య, కోరాడ శివరాం, కొంగరాని వెంకటేష్ ,పైలా నాగరాజు,తమ్మిన వెంకటేష్ ,మరియు డివిజన్ అధ్యక్షులు జనసేన పార్టీ నాయకులు జన సైనికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అనుమతులు లేని మరో వెంచర్ రెడీ..

■ బ్యానర్లు కట్టిన అధికారులు ■ ఎకరాల్లో కొనుగోలు కుంటల్లో అమ్మకాలు ■ అమాయక ప్రజలకు అంటగడుతున్న వైనం.. ■ డిటిసిపి, నాల అనుమతి లేకుండానే వెంచర్ డెవలప్మెంట్.. ■ వెంచర్ డెవలప్ చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు..?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, అక్రమ వెంచర్ లకు కేరాఫ్ అడ్రస్‌గా సుజాతనగర్ మండలం కేంద్ర బిందువుగా మారింది. జిల్లా కేంద్రం కొత్తగూడెంలో కూడ లేనంత తక్కువ ధరలో మండల పరిధిలో రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందంటూ కొందరు అక్రమార్కులు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. సాధారణ రైతుల భూములను ఎకరాల్లో కొనుగోలు చేసి, అనుమతులు తీసుకోకుండానే అధికారుల అండదండలతో కుంటల్లో రిజిస్ట్రేషన్ చేస్తూ కోట్లు సంపాదించేందుకు పక్కా ప్లాన్ వేసుకున్నారు. సుజాతనగర్ రెవిన్యూ పంచాయతీలోని గొల్లగూడెంలో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసి అమ్మకానికి రెడీ చేశారు. సర్వే నంబర్ 1470 లో సుమారు 2.5 ఎకరాల్లో వేసిన ఈ వెంచర్ లు సంబంధిత శాఖ అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని ప్రజలు భహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. నియమ నిబంధనలు పాటించకున్న, అక్రమ వెంచర్ కి అన్నీ అనుమతులు ఉన్నాయని కొందరు చెప్తుండగా, ఆ స్థలాన్ని చదును చేసి, ప్లాట్లుగా మార్చి, హద్దు రాళ్ళను పాతి ప్రజలకు అమ్మకాలు జరిగెంత వరకు ఎవరు అడ్డురాకుండా చూసుకునేలా ఓ పార్టీ పెద్దరికం తీసుకున్నట్టు సమాచారం. బ్యానర్లు కట్టిన అధికారులు ప్రజలు గమనించాల్సిన విషయం సుజాతనగర్ గ్రామ పంచాయితీ గ్రామ కార్యదర్శి చెన్నకేశవరావు గొల్లగూడెం గ్రామంలో ఉన్న వెంచర్ కు వెళ్లి అనుమతులు లేవంటూ బ్యానర్ కట్టారు ప్రజలు ఎవరు మోసపోవద్దు అంటూ ఈ స్థలం నివాస స్థలం కాదంటూ ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేయరాదని సమాచారం కోసం పంచాయతీ కార్యాలయానికి రండి అని తెలిపారు

# చేజర్లలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం



**చేజర్ల సెప్టెంబర్ 28 (వార్తాప్రభ)** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నందు మన ఇల్లు మన గౌరవం హౌసింగ్ లబ్ధిదారుల అవగహన సదస్సులో స్పెషల్ ఆఫీసర్ సాంబశివరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గృహాలు వెంటనే కట్టుకోవాలని లబ్ధిదారులకు సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ సెక్రటరీ రావి పెంచల రెడ్డి మండల టీడీపీ అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి బీజేపీ నాయకులు కంకు బాలయ్య హౌసింగ్ ఏఈ ఏపిఎం సృజన ఏపిఓ వెంకటేశ్వర్లు మరియు సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డిపరామర్శ



**రాయపర్తి సెప్టెంబర్ 28 (వార్తా ప్రభ)**మండల పరిధిలో ఉన్న గ్రామాలు, మైలారం శివరాంపురం మొరిపిరాల ఆర్ఎన్ఆర్ కాలనీ, సుభాష్ తండా గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలను, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి శనివారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ, బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా, అండగా ఉంటామని, ఎవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు గాని, ఏ ఆపద వచ్చిన అందర్నీ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆమె అన్నారు. గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో నిర్మాణాత్మకంగా పటిష్టం చేసే విధంగా ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపుని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతతో పనిచేయాలన్నారు. నియోజకవర్గంలో పేద ప్రజలకు చెందవలసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పనిచేసి, నియోజకవర్గానికి ఐ కమాండ్ దగ్గర పేరు ప్రఖ్యాతులు సంపాదించే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి విజయపాల్ రెడ్డి రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్ మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి శివరాంపురం అధ్యక్షులు రావు రాజిరెడ్డి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరికీ ఆర్థిక అంశాలపై అవగాహన అవసరం



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజంలో ప్రతి ఒక్కరికి ఆర్థిక అంశాలపై అవగాహన అవసరమని ఫైనాన్షియల్ ప్లానర్ చిలుకూరి విజయకుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కామర్స్ అండ్ మేనేజమెంట్ విభాగం ఆధ్వర్యంలో 'ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ యంగ్ సిటిజన్స్' అంశంపై వర్క్‌షాప్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిలుకూరి విజయకుమార్ మాట్లాడుతూ ఆర్థికాంశాలు లేకుండా జీవితం లేదన్నారు. జీవితంలో ఆర్థిక స్థిరత్వానికి అవగాహన అవసరమన్నారు. పొదుపు, పెట్టుబడులు తదితర ఆదాయ మార్గాలపై అవగాహనను పెంచుకున్నప్పుడు చక్కని జీవితాన్ని కొనసాగించటానికి అవకాశముంటుందన్నారు. ఆ దిశగా విద్యార్థులను అవగాహన పరిచి ఆర్థికాంశాలపై పట్టు సాధించేందుకు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నామన్నారు. హిందూహైస్కూల్స్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఆర్థిక రంగంలో అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహి(స్తున్నామన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఆదాయ మార్గాలను తెలుసుకునేందుకు తద్వారా మంచి ఆదాయాన్ని పొందేందుకు ఉన్న అవకాశాలను ఈ వర్క్‌షాప్‌లో వివరిస్తారన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి హేమంత్‌కుమార్, అధ్యాపకులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం లడ్డు వేలంలో వచ్చిన "ఐదు లక్షలు" ఏం.ఎల్.ఏ. కు అందజేత



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (వార్తాప్రభ):** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మధినాగుడా లో గల మై హెూమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో– అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు వినాయక పర్వదినం నాడు నిర్వహించిన లడ్డు వేలంలో వచ్చిన రూ. 5,00,000/- ఐదు లక్షల రూపాయలను వరద బాధితుల సహాయార్థం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఎంఆర్ఎఫ్ విరాళంను ప్రకటించారు. సంబంధిత చెక్కు ను శనివారం వారి క్లబ్ హౌస్ లో కార్పొరేటరర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి చెక్కు రూపేణా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం మధినాగుడా లో గల మై హెూమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో– అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు వినాయకుడి లడ్డు వేలం పాటలో వచ్చిన 5,00,000/- రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించడం గొప్ప విషయం అని మమ్మల్ని ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు అని ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా నిలిచారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. ఎంతో మందికి స్ఫూర్తి దాయకంగా నిలిచారు అని, ప్రతి ఒక్కరు సమాజ హితం ఏదో ఒక రూపంలో సమాజ సేవ చేయాలని ఎమ్మెల్యే గాంధీ అభిలాషించారు. ప్రతి ఒక్కరినీ పెరు పేరున ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, ప్రసాద్ మరియు మై హెూమ్ జెవెల్ ఫ్లాట్ ఓనర్స్ మెయిన్టనెన్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో– అపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు ప్రశాంత్, మురళీధర్ రావు, మహేష్ బాబు, రవి కుమార్, రాజేంద్రన్ మురుగేషన్, ఎం ఎన్ రావు, రవి కొమినేని మరియు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్య అకాడమీ గురువు ప్రత్యుష శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, స్వరపల్లవి, జతిస్వరం, ముద్దుగార





యశోద, ఇందరికి అభయము ఇచ్చు చేయి, రామాయణ శబ్దం, గణపతి కీర్తన, రామ నరస్వతి, భజమా నన మొదలైన అంశాలను ప్రత్యుష, స్ఫూర్తి, సహస్ర, సాత్విక, సాన్విక, అక్షిత, హాసిని, హిమశ్రీ, సుజిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నూతన విద్యా శాఖ అధికారులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండలాలకు చెందిన మండల విద్యాధికారులు జెమిని, కృష్ణ, రామకృష్ణ లు ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా ఏర్పడిన దుండిగల్, బాచుపల్లి మండలాలకు ఎంఈఓ కార్యాలయాల భవనాలు నిర్మించాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ నిర్వహణ, వాచ్మెన్ ఏర్పాటు, వాచ్మెన్ రూమ్ ల నిర్మాణం, మంచినీటి సదుపాయాల వంటి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండలాలలో మండల విద్యాధికారి కార్యాలయం తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో వాచ్ మెన్ రూము, మంచినీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణకు కావలసిన అన్ని చర్యలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ రమేష్, పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లిలో అర్బన్ మార్కెట్ కు విశేష స్పందన



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి పురపాలక సంఘం పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ ను మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబు శనివారం ప్రారంభించారు. మెప్మా సంఘం సభ్యులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు సొంతగా తయారు చేసిన ఆహార పదార్థాలను ఒక కుటుంబ వాతావరణంలో ప్రదర్శించడం హర్షణీయమన్నారు. కొండపల్లి బొమ్మలను ప్రపంచానికి వ్యాప్తి చేసేందుకు ఆమేజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి ఈ – కామర్స్ లను ఉపయోగించుకోవాలని సూచించారు. వస్త్ర, భరణ, ఆహార వస్తువుల ప్రదర్శనకు ప్రజలు తరలివచ్చి కొనుగోలు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అభ్యర్థి చుట్టుకుదురు శ్రీనివాసరావు, చనమోలు నారాయణ, పులి అరుణ కుమారి, ఆర్పీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## బాచుపల్లి ఫ్లై ఓవర్, రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాచుపల్లి ఫ్లై ఓవర్, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్ సెప్టెంబర్ 28 (వార్తాప్రభ) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి చౌరస్తా వద్ద సుమారు 146 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాచుపల్లి – మియాపూర్ ఫ్లై ఓవర్, బాచుపల్లి – మల్లంపేట్ – భౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులతో పాటు సుమారు 135 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మియాపూర్ – బాచుపల్లి – గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అధికారులతో కలిసి శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ బాచుపల్లి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు, బాచుపల్లి – మల్లంపేట్ – భౌరంపేట్ రోడ్డు నిర్మాణ పనులు, మియాపూర్ – బాచుపల్లి –గండిమైసమ్మ రోడ్డు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తయితే మియాపూర్ – గండిమైసమ్మ రహదారిలో వెళ్లే వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీరడంతో పాటు పరిసర ప్రాంతలు మరింత వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. అదేవిధంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులకు అవాంతరంగా ఉన్న కరెంట్ పోల్స్ ను యుద్ధప్రాతిపదికన షిఫ్టింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, హెచ్ఎండిఏ ఎస్.ఈ హుస్సేన్, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ డి.సౌజన్య, ఎలక్ట్రికల్ కన్స్ట్రక్షన్ డిఈఈ శ్రీదేవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, వాటర్ వర్క్స్ జిఎం సుబ్బా రాయుడు, వివిధ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో– ఆప్షన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చడం హేయమైన చర్య - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్28 (వార్తాప్రభ):** కూకట్ పల్లి లో ఎన్నో సంవత్సరాలుగా నివాసాలు ఉంటూ నిరుపేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చివేయడం, రాత్రి సమయాలలో డ్రోన్లు పెట్టి వీడియోలు తీయడం వంటి చర్యలు సరైన పద్ధతి కాదని ప్రభుత్వానికి ఏమాత్రం తగదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపడుతున్న భయానికే బుచ్చమ్మ అనే మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాధితుల కుటుంభాన్ని పరామర్శించారు. అదేవిధంగా రాత్రి సమయాలలో డ్రోన్లతో వీడియోలు తీస్తున్నారని భయభ్రాంతులకు గురవుతున్న రాజీవ్ గాంధీ నగర్ కాలనీవాసులతో కలిసి సమస్యలను తెలుసుకొని ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని అండగా నిలబడతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. హైడ్రా చేస్తున్న అరాచకాలతో పేద ప్రజల ప్రాణాలు బలవుతున్నాయని అందులో భాగంగానే బుచ్చమ్మ అనే మహిళ తన ముగ్గురు బిడ్డలకు పెళ్లిళ్ల కానుకగా ముగ్గురికి ఇంటి స్థలాలను కట్నంగా ఇచ్చిందన్నారు. అందులో ఇద్దరి కూతుర్లకు నల్లచెరువు సమీపంలో ఇండ్లు ఏర్పాటు చేసుకున్నారని వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో షెడ్లను కూల్చివేయడంతో పాటు వారి బిడ్డలు ఉంటున్న ఇండ్లను కూడా ఖాళీ చేయాలని అధికారులు చెప్పారని ఆ మనస్థాపంతో గత నాలుగు రోజులుగా మనోవేదనకు గురై శుక్రవారం రోజు ఉరేసుకొని చనిపోయిందన్నారు. దానికి కారణం తన బిడ్డల ఇండ్లు కూల్చివేస్తే ఎక్కడ రోడ్డు ఫాలో అవుతారని మనస్థాపంతోనే చనిపోయిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కనీస వివరాలు వాడకుండా తప్పుడు సమాచారాలను పై అధికారులకు ఇవ్వడం సరైన పద్ధతి కాదని చనిపోయిన కుటుంబాలకు అండగా నిలబడితే తమ కుటుంబంలో ఉన్న వారైనా మంచిగా ఉంటారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, పగుడాల బాబురావు, మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, సంతోష్ యాదవ్, రాజు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ మహల్ ఎగ్జిబిషన్ నేడే శుభారంభం నిర్వాహకులు రాజారెడ్డి వెల్లడి

### పిల్లలను ఆహ్లాదపరిచే విధంగా అన్ని రకాల ఎమ్యూజ్మెంట్ పార్కులు, ఆట వస్తువులు, పక్షులు కృత్రిమ జంతువుల ప్రదర్శన

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (వార్తాప్రభ):** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కె.పి. హెచ్.బి. కాలనీ డివిజన్ లో గల ఫోరమ్ మాల్ సమీపంలో తాజ్ మహల్ఎగ్జిబిషన్ ఆదివారం ప్రారంభించనున్నారు. గత ముప్పై సంవత్సరాల నుంచి భాగ్యనగర్ మరియు దేశ నలుమూలల ఎగ్జిబిషన్ నిర్వహించిన అనుభవం తో దసరా దీపావళి సెలవులలో పిల్లలకు ఆహ్లాదం తో పాటు ఆనందం పంచేలా ఆగ్రా లో ఉన్న తాజ్ మహల్ నమునతో పాటు ముఖద్వారంగా ఎర్ర కోటను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.



విటితో పాటు 60 రకాల లైవ్ బర్డ్స్, 30 రకాల ఆమ్యూజ్మెంట్ రైడింగ్స్, అలాగే వందకు పైగా హాండ్లూమ్స్ హ్యాండి క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే వివిధ రకాల రుచి కరమయిన తినుబండారాల స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయడంతో పాటు అన్ని రకాల వసతులు ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులైన రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం వల్ల దాదాపు ఆరు వందల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని చెప్పారు. ఎగ్జిబిషన్ ఉదయం పదకొండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని పిల్లలు పెద్దలు కుటుంబ సమేతంగా ఈ ఎగ్జిబిషన్ ను సందర్శించి ఆనందం ఆహ్లాదం పొందాలని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం నుంచి సాయపడిన అధికారులు మరియు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి మరియు వివిధ ప్రసారాల మధ్యమాల ద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్తున్న మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిబిషన్ నిర్వాహకులు రాజారెడ్డి, వెంకట్ రెడ్డి, జావేద్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు లభించేలా కృషి చేస్తాం



**మల్కాజిగిరి, సెప్టెంబర్28 (వార్తా ప్రభ)** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రెస్ అకాడమి మరియు జిల్లా నాయకుల సూచనల మేరకు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాయుపురి లోనిహా సుమంగళి ఫంక్షన్ హాల్ లో మల్కాజిగిరి నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అర్హులైన జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రెస్ అకాడమీ రూపొందించిన నిబంధనల మేరకు మల్కాజిగిరి లో పనిచేస్తున్న ప్రతి విలేఖరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జి విల్సన్, బాలాజీ గౌడ్, గిరి గౌడ్, అక్కల రాజు గౌడ్, మహేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, మురళీ యాదవ్, పాండు గౌడ్, అనబత్తల రమేష్, సువర్ణ, గడ్డమీద సాయికుమార్, శివకుమార్, తుపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ బాల్స్ పంపిణీ....

**కోరుట్ల సెప్టెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):** వాసవి వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ ఆదేశాల మేరకు శనివారం వాసవి వనిత క్లబ్ తలపెట్టిన ప్రపంచ రికార్డ్ కోసం ఒక కోటి సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 12000 సీడ్ బాల్స్ చేయడం జరిగింది. దీనికి ఇన్స్పెక్షన్ చేయడానికి రీజియన్ ఇన్చార్జి ఐఈసి అధికారి డిస్టిక్ ఆఫీసర్ మానుక రాజేంద్ర ప్రసాద్ జెడ్ సి కొత్త సునీల్ డిస్టిక్ ఇన్చార్జి నీలి లక్ష్మీ లు సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ విచ్చేసి సందర్శించారు.

## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందిగా మారితే కఠిన చర్యలు తప్పవు

### –శాసనసభ్యులు కె.పి. వివేకానంద్



**నిజాంపేట్ సెప్టెంబర్ 28 (వార్తాప్రభ) :** మున్సిపల్ కార్యాలయం సమావేశంలో "అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశం"లో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...చెత్త తరలింపులో నిర్లక్ష్యం వద్దని. చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా అన్ని చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే చర్యలు తప్పవని అన్నారు.

**ఓపెన్ జిమ్ లను సక్రమంగా నిర్వహించాలి...** కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్, పార్కులను సక్రమంగా నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్ ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని. అదేవిధంగా పార్కుల్లో అవసరానికి అనుగుణంగా ఒకటి లేదా రెండు హై మాస్ లైట్లను ఏర్పాటుచేయడంతో పాటు ఉచిత మంజీరా నీటి కనెక్షన్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలి...** వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా కాలనీలలో తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్సారం చేయకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, కమిషనర్ డి.సౌజన్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుంటున్న ఐడియల్ కంపెనీ పై ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం



**కూకట్ పల్లి, సెప్టెంబర్28 (వార్తాప్రభ):** కైతలాపూర్ నుండి హైటెక్ సిటీ వెళ్లే రహదారి రోడ్డు విస్తరణ కోసం మఠం వారి సహాయంతో జిహెచ్ఎంసి అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైటెక్ సిటీ వెళ్లే రహదారిలో నిత్యం ట్రాఫిక్ జాంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డు విస్తరణ చేయాలని మఠం వారి సహాయంతో 100 ఫీట్ల రోడ్డును ఏర్పాటు చేసుకున్నట్లయితే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఎమ్మెల్యే అన్నారు అందులో భాగంగానే 100 ఫీట్ల రోడ్డును పనులు చేయడానికి గత ప్రభుత్వం 10 కోట్ల రూపాయల మంజూరు చేసింది. వెడల్పు చేయుటకై మఠం వారు జిహెచ్ఎంసి కి కావలసిన స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. కానీ ఐడియల్ కంపెనీ వారు రోడ్డు వెడల్పు చేయకుండా అడ్డుకుంటున్నారని సోమవారం వరకు ఐడియల్ అధికారులు రోడ్డు వెడల్పు పనులకు సహకరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ముత్తు యాదవ్, ఎస్సైలు, కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ బాబురావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి,




**కీసర, నాగారం, సెప్టెంబర్, 28: (వార్తా ప్రభ)** కీసర మండలం నాగారం పురపాలక సంఘం కార్యాలయం నందు శనివారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అధ్యక్షతన సాదరణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులకు గాను 6 కోట్ల 50 లక్షలకు సిసి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఇతర పనులకు తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశం నందు మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, ప్రతి ఒక్కరూ నాగారం పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వార్డ్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం, రఘు అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కాచవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్పందన విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ శరీరంలో రక్తం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. హిమోగ్లోబిన్ శాతం ఎక్కువ మోతాదులో ఉండేటట్లు చూడాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు భవానీ, ఉర్దూ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా, ఆశ వర్కర్లు సీత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వైసీపీ నేతల పూజలు



కోడూరు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోడూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సన్నిధిలో కోడూరు మండల వైఎస్ఆర్సిపి నేతలు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. లడ్డు ప్రసాదం పై కూటమి ప్రభుత్వం అసత్య ఆరోపణలు చేస్తుందని వైసీపీ నేతలు అన్నారు. స్వయంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లడ్డు వివాదంపై సిబిఐ విచారణ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి తో విచారణ జరిపించాలని కోరారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించినప్పుడు నడుచుకుంటూ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్లారని, తిరిగి పాదయాత్ర ముగింపు అప్పుడు కూడా పాదయాత్రగా తిరుమలకు నడుచుకుంటూ వెళ్లారని ఆ పార్టీ నేతలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ , వైసీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీ సభ్యులు బడే హేమగంగాధర్రావు, ఉప సర్పంచ్ ఇంకొల్లు మురళీకృష్ణ, వెంకటేశ్వర స్వామి దేవస్థాన ట్రస్ట్ కోట పద్మావతి వరప్రసాద్, వార్డ్ మెంబర్ వెన్న ప్రసాద్, ఎస్సీ సెల్ కృష్ణా జిల్లా అధ్యక్షులు గుర్రం బసవయ్య, మాజీ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోట సుబ్రహ్మణ్యం, కటకం కుటుంబరావు, బండే నాగరాజు, పోతన నాగరాజు, మాలే నరేష్ , బట్టు వేణు తోట చంద్రశేఖర్, కంచర్లపల్లి సుధాకర్, అమ్మిశెట్టి శ్రీమన్నారాయణ, ఆకురాతి తాతయ్య, జరుగుగిరి, విశ్వనాధుని సత్యనారాయణ, షాబు తోపాటు పెద్ద వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో శాంతి హెూమం





అవనిగడ్డ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : పరమపవిత్రమైన తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే ఆవు నెయ్యి జంతు, చేప నూనెలతో అపవిత్రం అయ్యాయన్న ల్యాబ్ నివేదిక నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో శాంతి హెూమం నిర్వహించారు. శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల డిసి దాసరి శ్రీరామ్ వరప్రసాద రావు, సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ,వేద పండితులు, అర్చక స్వాములు, సిబ్బంది , భక్తులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి - సి.ఐ మురళీకృష్ణ




కంకిపాడు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు గన్నవరం డిఎస్పి సిహెచ్ శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో కంకిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె .మురళీకృష్ణ మరియు కంకిపాడు ఎస్ఐ డి. సందీప్ శనివారం గొడవర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులకు గంజాయి మరియు మత్తు పదార్థాలు బారిన పడకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సక్రమమైన నడవడిక కలిగి ఉండాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన విషయాలు పాటించాలని, ఎటువంటి చెడు నడత కలిగి ఉండకుండా డ్రగ్స్ మరియు గంజాయి మత్తుపదార్థాలు వంటి వాటికి బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గంజాయి మత్తు పదార్థాలు వల్ల యువత నాశనం కాకుండా ఉండటం కోసం కృష్ణాజిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక టీమ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి రవాణా చేసేవారిని గంజాయి మత్తు పదార్థాలు సేవించే వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలోని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని వాటి ద్వారా పర్యవేక్షణ మరింత పెంచుతామన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కుని జీవితాల్ని నాశనం చేసుకోవద్దని యువతను ఉద్దేశించి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు ఘన నివాళి



కృత్తివెన్ను,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : నవయుగ కవి చక్రవర్తి,పద్మభూషణ్ శ్రీ గుర్రం జాషువా మరియు స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ భగత్ సింగ్ ల జయంతి మరియు ప్రముఖ రసాయన శాస్త్రవేత్త శ్రీ లూయిస్ పాశ్చర్ వర్ధంతి సందర్భంగా వారికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొ ప్పి నీ డి సూర్య ప్రకాష్ వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ మనుషుల్లో పెరుగు తున్న అమానవీయ మౌఢ్యాలను ఖండిస్తూ,మతం కంటే మానవత్వమే గొప్పదని చాటిన మహనీయుడు గుర్రం జాషువా విశ్వ నరుడని,భారత స్వాతంత్ర్య సంగ్రామంలో23 ఏళ్ల వయస్సు లోనే ఉరి కొయ్యను ముద్దాడిన భరతమాత ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని ,వారిరువురి జయంతి సందర్భంగా కొనియాడారు.అలాగే ప్రముఖ ఫ్రెంచ్ రసాయనిక శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ వైద్య రంగంలో ప్రముఖు డని ,ర్యాబిస్ వ్యాధికి వ్యాక్సిన్ కనిపెట్టిన గొప్పవారని, ఆయన వర్ధంతి సందర్భంగా కొనియాడారు. ఈ కార్య క్రమం లో విజయ్ కుమార్, యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పంపిణీ..



నూజివీడు, సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘ మహిళల ఆదాయం పెంచడానికి మరియు పౌష్టికాహారం తీసుకోని, ఆరోగ్యంగా ఉండడానికి 78 యూనిట్ల కోళ్లను నూజివీడు మండలం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు ముసునూరి వెంకట రాజారావు ( రాజా ), ఎంఎన్ పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లెర్ల మోడీ రామోజీ, బోర్వంచ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అరకోటి సంగీతరావు , నూజివీడు వెలుగు ఏసీడి టి సుందర్రావు ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. వెలుగు ఏపిఎం దయాల రాజశేఖర్ మాట్లాడుతూ మహిళలకు పౌష్టికాహారం అందాలనే ఉద్దేశంతోనూ మరియు ప్రతి కుటుంబం ఆదాయం పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఒక్కొక్క యూనిట్ విలువ 4450 తో మొత్తం 12 కోళ్లు, అనగా 9 కోడి పెట్టలు మరియు 3 కోడిపుంజులు ను,మొత్తం 78 లబ్ధిదారులకు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేయడమైనదని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నూజివీడు మండల సమైక్య అధ్యక్షరాలు కెనవత, సీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు



నందిగామ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తిరుమల లడ్డు ప్రసాదం వివాదం సమిసిపోవాలని, దానికి కారకులైన వారికి తగిన శాస్తి జరగాలని, తిరుమల ఆలయ పవిత్రతను, శ్రీవారి ప్రసాద విశిష్టతను కాపాడాలని నందిగామ నియోజకవర్గ లోని నాలుగు మండల కేంద్రాలో ఉన్న దేవాలయాలలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పార్టీ నాయకులు శనివారం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాలుగు మండలాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు అరెస్ట్ - జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కాకినాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : ఇంటి దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా ముద్దాయిలతో పాటు మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న మరో ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్ చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎస్పీ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వీరివద్ద నుండి 24, లక్షల 99వేల రూపాయల విలువ గల చోరీ సొత్తు, మోటార్ సైకిల్ దొంగతనం కేసుల్లో 8లక్షల 90వేలు విలువ చేసే 20 మోటార్ సైకిళ్లను రికవరీ చేసినట్లు తెలిపారు. నాలుగు ఇంటి దొంగతనం నేరాలలో కాకినాడ రామకృష్ణారావుపేటకు చెందిన ఇసుకలేటి మోజేష్, రాజమహేంద్రవరంనకు చెందిన ఇసుకలేటి గాంధీ, తిపర్తి పురుషోత్తమ రామ్ కుమార్ (దొంగ బంగారం కొన్న వ్యక్తి) Rs. 19 లక్షల 39వేల విలువ గల 277 (గ్రాముల బంగారంను (77 గ్రాములు రికవరీ చేయాల్సి ఉంది), Rs. 5,40,000/- విలువ గల 6 Kg ల వెండిని, 20 వేల మోటార్ సైకిల్ను రికవరీ చేసామన్నారు. వీరిలో ప్రధాన నిందితులు వరసకు అన్నదమ్ములు అయిన ఇసుకలేటి మోజేష్, ఇసుకలేటి గాంధీలు కాకినాడ జిల్లా, ఏలూరు జిల్లాలలో రాత్రి సమయంలో ఇంటికి బయట తాళాలు వేసి ఉన్న సదరు ఇళ్ళలోకి దూకి తలుపులు, తాళాలు బద్దలు కొట్టి దొంగతనాలు చేస్తూ సదరు దొంగిలించిన సొత్తును గాంధీకు బావ అయిన తిపర్తి పురుషోత్తమ రామ్ కుమార్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తులకు విక్రయించి ఆ సొమ్ములను జల్సాలు చేసేవారన్నారు. ఇంటి దొంగతనలలో ప్రధాన ముద్దాయిలు A1, A2, A3 శనివారం రామకృష్ణారావు పేటలోని మోజేష్ ఇంటి వద్ద రాబడిన సమాచారం మేరకు గుర్తించి అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన కొంత సొత్తును, మోటార్ సైకిల్ను స్వాదీన పరుచుకొని ముద్దాయిలను రిమాండ్కు పంపామన్నారు. 20 మోటార్ సైకిల్ దొంగతనలలో కాకినాడ రాగం పేటకు చెందిన కడగాల యేసు, కొయ్య వారి వీధికి చెందిన గొర్రెల దుర్గ ప్రసాద్ల వద్ద నుండి 15 కేసులలో 8 లక్షల 90వేల విలువ గల 20 మోటార్ సైకిల్లను రికవరీ చేసామన్నారు. వీరిలో ప్రధాన నిందుతులు కడగాల యేసు కాకినాడ సిటీ, రూరల్ ఏరియాలలో ఇంటి బయట తాళాలు వేసిన మోటారు సైకిళ్లను మారు తాళాలతో దొంగిలించి వాటిని కొయ్య వారి వీధికి చెందిన గొర్రెల దుర్గా ప్రసాద్ ద్వారా అమ్మి సదరు సొమ్ములను జల్సాలు చేసేవాడని ఎస్పీ చెప్పారు. మోటార్ సైకిల్ ప్రధాన ముద్దాయిలు A1, A 2 లను శనివారం కొత్త కాకినాడ శివారులో అరెస్ట్ చేసి వారి నుంచి దొంగిలించిన మోటారు సైకిళ్లు రికవరీ చేసి ముద్దాయిలను రిమాండ్కు పంపడమైనదన్నారు. వీరిని పట్టుకొని రికవరీ చేయటంలో ప్రత్యేక కృషి చేసిన అడిషనల్ ఎస్పీ భాస్కర రావు, కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు, ఎస్బి డీఎస్పీ సిహెచ్ శ్రీరామ కోటేశ్వరరావు, క్రైమ్ ఇన్స్పెక్టర్ వి కృష్ణ, కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ, టు టౌన్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు, క్రైమ్ సబ్- ఇన్స్పెక్టర్ వినయ్ ప్రతాప్, క్రైమ్ సిబ్బంది ఏఎస్ఐ గోవిందరావు, పుల్లయ్య, ధన రాజు, హెచ్సి- చిన్న, వర్మ, సత్య మూర్తి,పీసీ- మౌళి, నాయుడు, ఐటీ కోర్ సిబ్బంది ప్రసాద్, స్వామి లను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకముగా అబినందిచినారు. పోలీస్ వారి సర్వీసులను వినియోగించుకొని, నేరాలను నియత్రించడంలో సాంకేతికతను వాడుకోవాలని సూచించారు.

# గోపాల్ యాదవ్ కు నివాళులర్పించిన బి.సి.నేత భేరి



పరిగి,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : పరిగి నియోజకవర్గము కాంటెస్టెడ్ ఎమ్మెల్యే బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు తంగడపల్లి గ్రామ వాసి గోపాల్ యాదవ్ పెద్దల అమావాస్య కార్యక్రమం లో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జజ్జయిల గోపాల్ యాదవ్ తంగళ్ళపల్లి వారి పెద్దలకు నైవేద్యం సమర్పించి బియ్యమిచ్చే కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులు తల్లి గౌరమ్మ, అన్నా జజ్జయిలా సత్తయ్య, వదినమ్మ లక్ష్మమ్మ , అక్క యాదమ్మ కుటుంబ సభ్యులకు ఓదార్పుగా కలుసుకొని మాట్లాడడం జరిగింది. 51 సంవత్సరం వయస్సు లోనే గోపాల్ మరణం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. కావలి యాదగిరి యాదవ్ కూడా రామచందర్ తో పాటు ఉన్నారు. యాదగిరి యాదవ్, శ్రీకాంత్ యాదవ్ ఇద్దరు కూడా గోపాల్ యాదవ్ అక్కలు బావలు చెల్లెళ్లు కొడుకు అశోక్, వెంకటేష్,బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, పెదనాన్నలు చిన్నాన్న బంధుమిత్రులు పాల్గొని శ్రద్ధాంజలి తెలియజేసి,కుటుంబానికి పరామర్శించడం జరిగింది. కుటుంబం వారికి రామచందర్ యాదవ్ అండగా నిలుస్తానని మీతో పాటు నేను ఉంటానని ధైర్యం చెప్పడం జరిగింది. ఏదైనా మీకు బాధగా అనిపిస్తే నన్ను ఎప్పుడైనా పిలవండి.. ఏ సమయమైన మీ దగ్గరికి రావడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఏ ఆపదలో ఉన్న కూడా నేను తప్పకుండా మానవత్వ దృష్టితో తప్పక మిమ్మల్ని ఆదుకుంటానని రామచందర్ యాదవ్ భరోసా ఇచ్చారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ నాయకుల పూజలు



పెడన,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : తిరుమల లడ్డు కు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న దుష్ప్రచారానికి నిరసనగా శనివారం నాడు నియోజకవర్గం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక 11వ వార్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు పెడన నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉప్పాల రాము ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పైన తప్పుడు ఆరోపణలు చేసినరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించా లని నాయకులు ఆశించారు.లడ్డు ప్రసాదం పవిత్రతను అపవిత్రం చేసిన క్రమంలో చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేయాలని భగవంతుని ప్రార్థిస్తూ రాము ఆధ్వర్యంలో 4 మండలాల నాయకులు భగవంతుడిని కోరారు. శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజులపాటి అచ్చుతరావు బందారు మల్లికార్జున రావు మైలారత్నకుమారి పిన్నింటి మహేష్ బొడ్డు శ్యామలాదేవి రహేతున్నీసా రౌతుల ప్రసాద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కవితల ద్వారా మూఢాచారాలను ప్రశ్నించిన మహెూన్నత వ్యక్తి గుర్రం జాషువా

- దళితుల జీవన విధానాన్ని అద్దం పట్టేలా కావ్యాలు రాశారు
- స్వర్గీయ ఎమ్మెల్యే ప్రభాకర్ రావు ఎక్కువగా జాషువా కవితలను చదివేవారు
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ, సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : కాలంతో పోటీ పడి జీవించే మహాకవి గుర్రం జాషువ అని, ప్రతినిత్యం ప్రజల నాలుకల మీద ప్రతిధ్వనించే జాషువ పద్యాలు ఎప్పుడు చదివినా తాజాగా ఉంటాయని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు ఏర్పాటు చేసిన జాషువా ఫౌండేషన్ నందిగామ వారి ఆధ్వర్యంలో జాషువ 129వ జయంత్యోత్సవ వేడకల్లో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ జాషువా అంటే 'గబ్బిలం' గుర్తొస్తోందని, ఆయన కవిత్వంలో మానవత్వం, సామాజికత, నైతికత, దార్శనికత కనిపిస్తాయన్నారు.సమాజం కోసమే బతికి, అసమానతల అంతానికి పంతం పట్టిన కవి జాషువా అన్నారు. దేశాభిమానం, జాతీయాభిమానం ఉన్న తెలుగు కవి అని, ఆయన సాహిత్యాన్ని సామాన్య జనంలోకి తీసుకెళ్ళాలన్నారు. మానవ మనుగడకు అడ్డు వచ్చే విద్రోహాలను,జీవించే హక్కును కాలరాసే కుట్రలను వ్యతిరేకించి వాటిని ఎదుర్కొనే శక్తి యుక్తులను తన కవిత్వం ద్వారా జాషువ ప్రచారం చేశాడన్నారు.ఆయన కవిత్వం ఓ ఉప్పెన కూడా..! ఆయన తన కలం అనే ఆయుధంతో వర్ణ వ్యవస్థను, మతాంధకారాన్ని, సాంఘిక దురాచారాలను ఎత్తి చూపారన్నారు. ఎన్నో ఏళ్లుగా తాను చవిచూసిన వివక్ష, తనపై వచ్చిన విమర్శలను ధీటుగా ఆయన సమాధానమిచ్చారన్నారు. స్వర్గీయ ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర రావు ఎప్పుడూ ఎక్కువగా పుస్తకాలు చదివేవారని, సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువన్నారు.జాషువా ఫౌండేషన్ - స్నేహ క్లబ్, ఆనంద్ ఎలక్ట్రికల్స్ అండ్ ఈవెంట్స్, సోల్స్ సొసైటీ - జెవిసీ ఫర్ పీపుల్స్ రైట్స్ వారి ఆధ్వర్యంలో కోట శామ్యూల్ రవీంద్రనాథ్ మరియు మందా స్వామిదాసు నిర్వహకులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు టిడిపి పెద్దపీట

- ఉపసర్పంచ్ మెంటే సత్యనారాయణ
- ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసును ఘనంగా సన్మానించిన మంగపతిదేవిపేట టిడిపి నాయకులు



కొయ్యలగూడెం,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : బడుగు, బలహీన వర్గాలకు టీడీపీ పెద్ద పీట వేసిందని మంగపతిదేవిపేట పంచాయతీ ఉపసర్పంచ్ మెంటే సత్యనారాయణ అన్నారు. అన్నారు. శనివారం గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పొత్తు ధర్మం పాటించి తన సీటును త్యాగం చేసి పార్టీ గెలుపు కోసం బోరగం శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు అన్నారు, నియోజవర్గంలో టిడిపి బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త నాయకులకు చంద్రబాబు గుర్తింపుని ఇస్తారన్నారు , పొత్తు ధర్మం పాటించి తన సీటును త్యాగం చేసి పార్టీ గెలుపు కోసం బోరగం శ్రీనివాస్ కీలక పాత్ర పోషించారు అన్నారు పార్టీ కోసం ప్రతి కష్టపడే ప్రతి కార్యకర్త నాయకులకు చంద్రబాబు గుర్తింపుని ఇస్తారన్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గన్నమని దిరాజ్ , వేల్పుల సతీష్ ,గంగుల నాగు, చిలకలపూడి కృష్ణ , ఇండిగిమెల్లి వెంకటరమణ, గుదే వెంకటేష్ , గుదే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ ఏ లో ఆగిరిపల్లి ఉండేలా కృషి - ఏపిఎం దయాల రాజశేఖర్



నూజివీడు/ఆగిరిపల్లి,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : గ్రేడ్ ఏ లో ఆగిరిపల్లి మండలం, ఉండేలా తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెలుగు ఏపిఎం దయాల రాజశేఖర్ అన్నారు. సాధారణ బదిలీలో భాగంగా నూజివీడు మండలం ఎపిఎంగా పనిచేస్తున్న ఆయన శుక్రవారం ఆగిరిపల్లి వెలుగు ఏపిఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని, స్వయం సహాయక సంఘాలు అభివృద్ధి చెంది, గ్రేడ్ ఏ లో ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలకు తెలియజేసి, ఆ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వ్యవహరిస్తానన్నారు. ఇప్పటివరకు ఏపిఎంగా ఇక్కడ పనిచేసిన బొలగాని రామకృష్ణ రెడ్డిగూడెం మండలం బదిలీ అయ్యారు.

# జిల్లా స్థాయి పోటీలకు సూరవరం హైస్కూల్ విద్యార్థులు




ఆగిరిపల్లి, సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : 2024-25 విద్య ఏడాదికి గాను నూజివీడు డివిజన్ స్థాయి(ఎస్ జి ఎఫ్) లో జరిగిన పోటీలలో ఆగిరిపల్లి మండలం, ఎం.సూరవరం జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గిడుతూరి నమ్రతా రోజ్ చదరంగం ఆటలో నూజివీడు డివిజన్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయింది. స్పోర్ట్స్ విభాగంలో గిడుతూరి జనార్ధన్ బాబు 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానాన్ని,100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని, జిల్లాస్థాయి పోటీలో ఆడేందుకు అర్హత సాధించాడు. వీరిరువురు వచ్చే నెలలో జరిగే జిల్లా స్థాయిలో పోటీలకు హాజరుకానున్నారు. డివిజన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇరువురు చిన్నారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సుదర్శనం, పిడి డీ. శ్రీహర్ష, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎల్ బి ఆర్ సి ఈ లో ఏఐ ప్రాజెక్టు లపై విద్యార్థులకు అవగాహన



మైలవరం ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) : స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ ప్రాజెక్టు లపై విద్యార్థులకు గత మూడురోజుల నుంచి అవగాహన సదస్సు లు జరుగుతున్నా యి.ఈ నెల 26 నుంచి 28 వరకు ఏఐ అండ్ ఎంఎల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధస్సు ఐఒటి నందు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్షాపు లో రీసోర్స్ పర్సన్ గా యస్ లాబ్స్ సీఈఓ పి. అశోక్ చక్రవర్తి వ్యవహ రించారు.విద్యార్థులకి ప్రాక్టికల్ గా వివిధ రకాల ఏఐ ప్రాజెక్టు లపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కె.అప్పారావు, విభాగాధిపతి డా.ఎస్.జయప్రద, అధ్యాపకులు ఏఐ అండ్ ఎంఎల్ మూడవ సంవత్సర విద్యార్థులు హాజరు అయ్యారు.

## శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము..
## ఈ.వో.గా బాధ్యతలు స్వీకరించిన గోపాలరావు



**గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రధాన దేవాలయాలైన జగన్నాధపురం లోని వేంకటేశ్వర స్వామి దేవాలయం, బంటుమిల్లి రోడ్ లోని శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ మరియు సామూహిక దేవాలయాల కార్యనిర్వహణధికారిగా నియమితులైన కందుల గోపాలరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పూర్వపు కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గోపాలరావును షణ్ముగం ప్రత్యేకంగా అభినందించారు. బాధ్యతలు స్వీకరించిన గోపాలరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల సహకారం భక్తుల ప్రోత్సాహంతో పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన బాలసుబ్రహ్మణ్యం..
## గుడివాడ మెయిన్ రోడ్ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..






**గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన జి. బాలసుబ్రమణ్యం.. బదిలీపై గుడివాడ ఆర్డీవో గా నియమితులైన విషయం తెలిసిందే.. ! ఈ క్రమంలో గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డిఓ) గా నియమితులైన గంగుమల్ల బాలసుబ్రమణ్యం శనివారం మెయిన్ రోడ్డు లోని శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం దంపతులకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గుడివాడ రెవెన్యూ డివిజనల్ అధికారిగా శనివారం మధ్యాహ్నం జి బాలసుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో బాలసుబ్రమణ్యం కు పుష్పగుచ్ఛం అందజేసి ఆర్డీవో కార్యాలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు నూరు శాతం అందించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఆర్డీవో సుబ్రహ్మణ్యం అన్నారు.

## బిజేపీ లో చేరిన టిడ్కో కాలనీ యువత..



**గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** గుడివాడ -టిడ్కో కాలనీ కి చెందిన 30 మంది యువకులు శనివారం బిజెపి పార్టీలో చేరారు. ఈ క్రమంలో యువతకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు పార్టీ కండువాలు కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. టిడ్కో కాలనీలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న దేవరపల్లి వెంకటేష్ (చిన్న) నేతృత్వంలో యువత బిజెపిలో చేరడం హర్షణీయమని రాజబాబు అన్నారు. రానున్న రోజుల్లో కృష్ణాజిల్లాలో బిజెపి బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని పట్టణ అధ్యక్షుడు యర్రపోతు అర్జున్ తెలియజేశారు. సభానంతరం దేవరపల్లి చిన్న ఆధ్వర్యంలో పార్టీ నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము, గుడివాడ కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు శలంకాయల లీల కుమారి, రూరల్ మండల అధ్యక్షుడు శీలం శంకర్రావు, పార్టీ నాయకులు పల్లపోతు మురళీ, చింతపల్లి రాంబాబు, గానుగుల రాజా, కొత్త కిరణ్, పరచూరి మురళీ, దిమ్మిటి రాజేంద్ర వరప్రసాద్, జిడుగు బాలాజీ మరియు దేవరపల్లి చిన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శాంతిభద్రతల దృశ్య నందివాడ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్సై కుదరవల్లి లో రివ్యూ చేయగా.. అక్కినేని వారిది బ్రిడ్జి జిల్లా బోర్డర్ కావడంతో కుదరవల్లి టిడిపి పార్టీ ప్రెసిడెంట్ మాజీ. సర్పంచ్ వేణుగోపాల్ రావు ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.. గ్రామానికి చాలా భద్రత ఉంటుంది అని అనగా స్పందించిన వేణు గారు సొంత ఖర్చుతో ఎస్సై గారి ఆధ్వర్యంలో కుదరవల్లి గ్రామంలో పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.
**-గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :**



కృష్ణాజిల్లా అవనిగడ్డ గ్రామంలో ఉన్న శ్రీ లంకమ్మ వారి దేవస్థానం మరియు శ్రీ రాజశేఖర్ స్వామి వారి దేవస్థానంలో శ్రీ దేవి నవరాత్రుల ఆహ్వాన పత్రిక అవనిగడ్డ శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారిచే ఆవిష్కరిస్తున్న దృశ్యం.. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు రాఘవ గారు మరియు దేవస్థాన ఈవో యార్లగడ్డ వాసు మరియు దేవస్థాన సిబ్బంది ఏడుకొండలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
**-గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :**

# 20 ఏళ్ల ఎమ్మెల్యే వరదలప్పుడు ఏమైపోయాడు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** 20 ఏళ్ల పాటు ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి చరిత్రలో చూడని వరదలతో ప్రజలు కష్టపడుతుంటే ఏమైపోయాడని ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. నందివాడ మండలం అనమనపూడి పంచాయతీ పరిధిలోని గొంగళ్ళమూడిలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ముందుగా గ్రామ సెంటర్లోని స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖిగా ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడారు.. ప్రజలకు మంచి చేసేందుకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరం కలిసికట్టుగా ముందుకు వెళుతున్నామని.. ఈ క్రమంలో కృష్ణాజిల్లాలోని గ్రామాల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు 750 కోట్లతో జిల్లా యూనిట్ గా వాటర్ ప్రాజెక్టులకు డిపిఆర్లు సిద్ధం చేశామని తెలియచేశారు. ముఖ్యంగా నందివాడ మండలంలో రోడ్ల అభివృద్ధికి ఏడున్నరకోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. ప్రతి గడపకు వెళ్లాం.. ప్రజల కష్టాలు తమకు తెలుసనీ.. చంద్రబాబు నాయకత్వంలో గుడివాడ ప్రగతి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. 20 ఏళ్ల పాటు ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి చరిత్రలో చూడని వరదలతో ప్రజలు కష్టపడుతుంటే ఏమైపోయాడని ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. దుర్మార్గుడు గుడివాడ వదిలి పారిపోయిన.. వరద కష్ట కాలంలో చైతన్యంతో ముందుకు వచ్చి స్పందించిన స్వచ్ఛంద సంస్థలు.. ప్రజలు.. అధికారులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జీ, మండల టిడిపి అధ్యక్షుడు దానెటి సన్యాసిరావు, చేకూరు జగన్ మోహన్ రావు, తాసిల్దార్ మల్లికా, ఎండిఓ నాగేశ్వరరావు, నందివాడ మండల టిడిపి నాయకులు ఉప్పల వెంకటేశ్వరరావు, అరికెపూడి రామశాస్త్రి, కుర్మా శ్రీను, లక్ష్మీ వరపు శీను, అడుసుమిల్లి కృష్ణయ్య, మురళీ, సుబ్రహ్మణ్యం, కృష్ణ, చలం, పెదబాబు, యార్లగడ్డ రవి, ఎలమంచిలి శ్రీను, బసవపైన జగన్మోహన్రావు, నాగరాజు, మరడాని శ్రీను, గండేపూడి ప్రసాద్, మద్దాల కర్ణాకర్ రావు, పిల్ల సాల్మన్, రాజ్యలక్ష్మి, యలమంచిలి సుష్మా, గండేపూడి వాసు గారు, గోపి, మానేపల్లి ఝాన్సీ కుమారి, తిరుమలరెడ్డి, కూచిపూడి సత్యనారాయణ, బుర్ర శాంతి, అందుగుల యేసు పాదం, కంభం దాసు, ప్రదీప్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గుడివాడ జనసేన పార్టీలో నూతన చేరికలు..




**గుడివాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** శనివారం గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయం లో 18వ వార్డు నుంచి భారీగా చేరికలు జరిగాయి. జానపాల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సత్యం, ఆకుల బాలు, హనుమంతరావు, అనీల్ కుమార్, దుర్గ ప్రసాద్, మణికంఠ, శివసాయి, చరణ్, హేమంత్, అర్జున్, కృష్ణ హనుమాన్, మరియు మహిళలు రజిని, లక్ష్మి లకు సుమారు 30మందికి పార్టీ కండువాలు కప్పి బూరగడ్డ శ్రీకాంత్ పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయిన రాజేష్, వెంకట్ రావు, అంజి, సీతారాం, మరియు టౌన్ కమిటీ నాయకులు, వార్డ్ ఇన్చార్జిలు, నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## జి.కొండూరు చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**జి.కొండూరు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో ఎంపీపీ వేముల కొండ లక్ష్మి తిరుపతమ్మ వైసీపీ నాయకులతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించా రు.తిరుపతి శ్రీవారి లడ్డు విషయంలో అబద్ధపు ప్రచారంతో, దేవస్థానం ప్రతిష్ట ను దెబ్బతిసేలా వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు కి మంచి బుద్ధి ప్రసాదించ మని,ఈ పాపాన్ని రాష్ట్ర ప్రజలమీద కు రాకుండా చూడమని కోరుతూ వై యస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించినట్లు ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ తెలిపారు.ప్రత్యేక పూజలో పాల్గొన్న వారిలో గ్రామ సర్పంచ్ మండల అరుణ,మండల కో ఆప్షన్ హుస్సేన్,వేములకొండ సాంబయ్య, చెరుకూరి శ్రీనివాస రావు,దొప్పాల రాంబాబు,బెజవాడ వీరయ్య,బట్టపర్తి శేఖర్ బాబు ,బట్టపర్తి రాజు,షేక్ బాజీ, పజ్జూరు నాగ మల్లేశ్వరరావు, పంగిడియ్య,సుకుంద్,అంజి,రామయ్య ,పోతురాజు సురేష్ ,కోటి రెడ్డి, వెంకటేశ్వ రరావు, శ్రీ హరి, ఉంద్రకొండ నాగరాజు తదితరులు ఉన్నారు.

## రెండు ఇసుక లోడెడ్ ట్రాక్టర్లు సీజ్



**రెడ్డిగూడెం,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ఏవిధమైన బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక లోడెడ్ ట్రాక్టర్ల ను శనివారం మైలవరం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసాద రావు సీజ్ చేశారు. రెడ్డిగూడెం మండలం కోతులు వాగు వద్ద ఇసుక అక్రమ రవాణా జరుగుతుం దని సమాచారం రావడంతో ఏసీపి తన సిబ్బందితో నాలుగు బృందాలుగా విడిపోయి కోతుల వాగు ఇసుక రీచుల వద్ద దాడులు చేశారు. ఈ దాడులలో రెండు ఇసుక లోడెడ్ ట్రాక్టర్ల ను అదుపు లోకి తీసుకొని సీజ్ చేశారు.ఈ సందర్భం గా ఏ సీ పి మాట్లాడు తూ డివిజన్ పరిధిలో ఏదైనా అసాంఘిక కార్యక్రమా లు పేకాట,కోడిపందాలు, ఇసుక అక్రమ రవాణా తదితర వాటికి సంబంధించి సమాచారం తెలియజేయాలనుకునే వారు 9440906871(ACP మైలవరం) 83329 83805(సర్కిల్ ఇన్స్పెక్టర్ మైలవరం),94407 96447(సబ్ ఇన్స్పెక్టర్ మైలవరం)నెంబర్లకు తెలియ చేయాల్సిందిగా కోరారు.

## అమ్రిత సాయిలో ఫ్రెషర్స్ డే సంబరాలు







**కంచికచర్ల, సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామ శివారులో ఉన్న అమ్రిత సాయి కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రధమ సంవత్సరం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమాలను కళాశాల కరస్పాండెంట్ రామ్మోహన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ వీరు మాట్లాడుతూ సీనియర్స్ మరియు జూనియర్స్ స్నేహ పూర్వకంగా మెలగాలని, జూనియర్స్ మొదటి సంవత్సరంలోనే మంచి ప్రణాళికతో నాలుగు సంవత్సరాల కోర్సులో విజయం సాదించటానికి సిద్ధంగా ఉండాలని విద్యార్థులు టెక్నికల్ గా అభివృద్ధి చెంది ఆధునిక సాంకేతికతను పెంపొందించుకోవడానికి అమ్రిత సాయి సరైన వేదిక అని విద్యార్థులు కళాశాల లో ఏర్పాటు చేసిన స్టూడెంట్స్ క్లబ్స్ ద్వారాఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని , తద్వారా వారిలో లీడర్ షిప్ మరియు మేనేజింగ్ స్కిల్స్ తో పాటు ఆత్మ విశ్వాసం వంటి అంశాలు పెంపొందించు కోవచ్చని కళాశాలలో ఉన్న అడ్వాన్స్ లాబ్స్ ద్వారా విధ్యార్థు లకు ట్రైనింగ్ ఇస్తున్నామని, అంతే కాకుండా స్పెషల్ ప్రోగ్రామ్స్ ద్వారా టెక్నికల్ స్కిల్స్ మరియు, కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తదుపరి సీనియర్స్ మరియు జూనియర్స్ సాంప్రదాయ నృత్యాలను, నాటికలను, పలు చలన చిత్రాల గీతాలను , పాటలను ఆలపించి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ పి. చిరంజీవి అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఎం శ్రీదేవి, అన్ని విభాగాల వారు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పద్మ భూషణ్ గుర్రం జాషువా, భగత్ సింగ్ లకు
## బార్ అసోసియేషన్ ఘన నివాళి



**విజయవాడ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** నవయుగ కవి చక్రవర్తి,పద్మభూషణ్, కవి కోకిల, కళా ప్రపూర్ణ, కవితా విశారద, కవిదిగ్గజ గుర్రం జాషువా జయంతి సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ ఘన నివాళులర్పించింది. మనుషులను చంపగలరు కానీ వారి ఆదర్శాలను కాదు అని అన్ని దిక్కులు పిక్కటిల్లెల గర్జించిన భగత్ సింగ్ గారి జయంతి సందర్భంగా వారి పోరాట పటిమను సాహసాలను గుర్తు చేసుకుని ఈ ప్రముఖుల ఇద్దరికీ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొత్త చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అరిగెల శివరామ ప్రసాద్ రాజా, ఉపాధ్యక్షులు జివి రామశర్మ, కోశాధికారి ఎన్ వివి సుబ్రమణ్యం, గురునాథం, జి నారాయణస్వామి, ప్రసాద్, పిల్లా రవీంద్ర కుమార్, జడి క్లాడియా చక్రవర్తి, నామాల కోటేశ్వరరావు సీనియర్ మరియు తదితర యువ న్యాయవాదులు పాల్గొన్నారు..

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త హోమం



**నందిగామ,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో కొలువైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదమైన లడ్డు ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి గత ప్రభుత్వం హయాంలో కల్తీ జరగటం వలన సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టిన విషయం అందరికీ విధితమే. దోష పరిహారార్థం నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆధ్వర్యంలో శనివారం నందిగామ మండలం పల్లగిరి కొండపైన కొలువైన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు కుటుంబ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ప్రాయశ్చిత్త హోమం నిర్వహించారు. స్వచ్ఛమైన ఆవు నెయ్యితో తయారుచేసిన స్వామివారి లడ్డు ప్రసాదాన్ని హోమంలో పూర్ణాహుతిలో స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం గత ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యితో చేయడం వలన స్వామివారికి అపచారం జరిగింది.ఈ విషయంపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షను ఆరంభించి రాష్ట్ర ప్రజల తరపున ఆ దోష పరిహార నిమిత్తం జనసేన పార్టీ శ్రేణులకు హిందూ సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పిలుపునిచ్చారు. కొలువై ఉన్న శ్రీ కళ్యాణ వెంకటే ధర్మో రక్షతి రక్షితః అనే మాటను అనుసరిస్తూ, ఏ మత విశ్వాసాలకు విఘాతం కలిగించిన జనసేన పార్టీ తప్పక న్యాయం కోసం పోరాడుతుందని తెలియపరచడానికి మా అధినేత పవన్ కళ్యాణ్ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను నిర్వహించమని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, ఉమ్మడి కృష్ణా జిల్లా జనసేన పార్టి అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, నందిగామ నియోజకవర్గం మండలాధ్యక్షులు వడ్డెల్లి సుధాకర్, నాయిని సతీష్, కుడుపుగంటి రామారావు, నందిగామ టౌన్ అధ్యక్షులు తాటి శివకృష్ణ, చందర్లపాడు మండల ఉపాధ్యక్షులు పురంశెట్టి నాగేంద్ర, కంభంపాటి రమాదేవి, చలమల సౌందర్య, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# డీన్ గా పి.శ్యామ్..



**నూజివీడు, సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ లో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న పి. శ్యామ్ ఆర్జీయూ కేటీ కి ట్రైనింగ్, ఎంటర్ప్రెన్షిప్, ప్లేస్మెంట్స్, ఇంటెన్షిప్స్ మరియు ఇంకుబేషన్ డీన్ గా నియమితులయ్యారు. వీరు గతంలో నూజివీడు క్యాంపస్ లో అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ మరియు ఫైనాన్స్ ఆఫీసర్ గా పని చేశారు. డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్. బి. లక్ష్మణ్ రావు మరియు నూజివీడు క్యాంపస్ లోని అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## యనమదల గ్రామంలో
## "మా ఇల్లు మా గౌరవం" గ్రామసభ



**నూజివీడు,సెప్టెంబరు 28 (వార్తాప్రభ) :** ఎలమందల గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి, గ్రామ సర్పంచి బెంజిమెన్ ఆధ్వర్యంలో మా ఇల్లు మా గౌరవం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో గృహ నిర్మాణాల విషయంలో జరిగిన అవకతవకలను సచివాలయ సిబ్బంది దృష్టికి లబ్ధిదారులు తీసుకొచ్చారు తమకు తెలియకుండానే ఇసుక సిమెంట్ ఐరన్ తమకు ఇచ్చినట్టు ఆన్లైన్లో చూపిస్తున్నట్టు ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి అధికారులు చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు నరేష్ డేవిడ్ జోషి కోరారు. ఇళ్ల స్థలాలు ఉన్న లబ్ధిదారులు గృహ నిర్మాణాల కోసం రుణాలు మంజూరైన లబ్ధిదారులు మార్చి 2025 సంవత్సరంలోగా గృహాలు నిర్మాణం ప్రారంభిస్తే వారికి ప్రభుత్వం నుండి లోను మంజూరు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లిగల్లి ఏడుకొండలు, చిమట శ్రీనువాసరావు, వార్డ్ మెంబరాలు చింత సత్యనారాయణ, జనసేన పార్టి నాయకులు ఎలీషా రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188